ఈనాడు
ప్రకాశం
బుధవారం 16 ఆగస్టు 2017 16 పేజీలు

ప్రగతి ప్రకాశిస్తోంది...!

- ఉద్యమ స్ఫూర్తితో పథకాల అమలు
- జిల్లాలో పనులు, ఫలాలు భేష్
- స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి నారాయణ





జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న మంత్రి నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ సత్యఏసుబాబు

ఒంగోలు

'ప్రగతి కాంక్ష, ఉన్నత లక్ష్యాలతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం... దేశంలో అత్యున్నత రాష్ట్రంగా ఎదగాలంటే ప్రతి పల్లె, పట్టణం అభివృద్ధి సాధించాలి... అందుకే ఏడు మిషన్ల ద్వారా పథకాలను ఉద్యమ స్ఫూర్తితో అమలు చేస్తున్నాం... రాష్ట్ర లక్ష్యాలకు అనుగుణంగా మన జిల్లాలో పనులు, ఫలితాలు, ప్రగతి భేష్...' అంటూ రాష్ట్ర పురపాలక మంత్రి పి.నారాయణ అన్నారు. మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి హోదాలో ఆయన ముఖ్య సందేశాన్నిచ్చారు. జిల్లా కలెక్టరు వి.వినయ్‌చంద్, ఎస్పీ సత్యఏసుబాబు తదితరులతో కలిసి ఒంగోలులోని పోలీసు కవాతు మైదానంలో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఒంగోలు, కొండపి ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, డి.బి.వి.స్వామి, ఎమ్మెల్సీలు కరణం బలరాం, మాగుంట శ్రీనివాసులురెడ్డి, జేసీ నాగలక్ష్మి, అన్నిశాఖల జిల్లా అధికారుల ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జిల్లాలో ప్రగతి, పథకాల అమలుపై మంత్రి సుదీర్ఘంగా ప్రసంగించారు.

ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే...!

- వ్యవసాయ అనుబంధ శాఖల్లో ప్రగతి బాగుంది. జిల్లాలోని సాగుదారుల అవసరాల కోసం 400 ట్రాక్టర్లు కేటాయించాం. ఈ రైతురథం పథకంలో జిల్లాకు తగిన మిగతా 11లో ››





వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



ఉత్సవ వేళ... బాలకళ

సొమ్ము దేవుడిది... సోకు జీవుడిది...!

- ఆలయ నిధుల దుర్వినియోగం
- ఏళ్ల తరబడి అక్రమాలు... పట్టని అధికారులు

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే

దేవాదాయశాఖలో నిబంధనలకు విరుద్ధంగా నిధులు వాడుకుంటున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. ఉన్నతాధికారుల అనుగ్రహం ఉంటే చాలు ఎన్ని అక్రమాలు చేసినా చర్యలేమీ ఉండవనే ధోరణిలో కొందరు ఉద్యోగులు అక్రమాలకు పాల్పడుతున్నారు. దేవాదాయశాఖకు వచ్చే ఆదాయం కచ్చితంగా బ్యాంకు ఖాతాలో జమ చేయాలనేది నిబంధన. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా బ్యాంకులో నిధులు డ్రా చేయకూడదు. డ్రా చేసే ప్రతిసారీ కచ్చితంగా ఉన్నతాధికారి అనుమతి పత్రం బ్యాంకులో సమర్పించాలి.



డిపాజిట్లను కమిషనర్ అనుమతి లేకుండా నగదుగా మార్చకూడదు. వాటిపై వచ్చే వడ్డీని కూడా నిర్వహణకు ఉపయోగించకూడదు. ఆలయాలకు ఆదాయం లేనప్పుడు డిపాజిట్లపై వచ్చే వడ్డీలో మూడో వంతు సొమ్మును మాత్రమే వాడుకునే వెసులుబాటు ఉంది. బ్యాంకులో డబ్బు జమ మిగతా 11లో ››

జెండా అవనతంలో అపశ్రుతి
3లో

సువర్ణ ప్రగతి త్రివర్ణ తిరుపతి
8,9లో



సేవకు గుర్తింపు

తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ఇండియన్ పోలీస్ మెడల్ అందుకుంటున్న కందుకూరు డీఎస్పీ ప్రకాశరావు

ఆడికృత్తికా కావడి మహోత్సవం

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: ఆడి కృత్తికా నక్షత్రం సందర్భంగా మంగళవారం ఒంగోలులో జరిగిన సుబ్రహ్మణ్య స్వామి భక్తుల వేల్‌కావడి మహోత్సవం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఉదయం 9 గంటలకే కేశవస్వామిపేట కాశీవిశ్వేశ్వరాలయానికి చేరిన కావడి దీక్షాధారులు, అక్కడ ఉన్న గణపతి, పార్వతీపరమేశ్వరులు, షణ్ముఖునికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, ఒంటికి శూలాలు గుచ్చుకునే ప్రక్రియకు నాంది పలికారు. చండ్ర వాయిద్య భేరిలు మారుమోగుతుండగా- వీర భక్తి నినాదాలు చేస్తూ బుగ్గల్లో శూలాలు గుచ్చుకున్నారు. ఆ ప్రక్రియ పూర్తయిన అనంతరం, అక్కడి నుంచి శ్రీవల్లీ దేవసేనా సమేతంగా కుమార స్వామిని మయూర వాహనం కూర్చిన రథంలో ఊరేగిస్తూ నగరోత్సవం జరిపారు. పాలు, వీభూతి, పుష్ప మొదలైన కావళ్లను ధరించిన భక్తులు పొట్టి శ్రీరాములు కూడలి, గ్రంథాలయం వీధి, కోర్టు కూడలి మీదుగా స్కంధగిరిలో వెలిసిన సుబ్రహ్మణ్యస్వామి వారి ఆలయానికి చేరి, స్వామికి కావళ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


సుబ్రహ్మణ్య స్వామి భక్తుల ఊరేగింపు


నగరోత్సవంలో శ్రీవల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి


గాయత్రీ హోమంలో పాల్గొన్న భక్తులు

గోశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని శ్రీకృష్ణ గోసంరక్షణ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గోపూజలు చేశారు. ఉదయం గాయత్రీ హోమం, విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించారు. గోశాలలోని శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజాదికాలు చేపట్టారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గో సంరక్షణకు సాయమందించే వారి కోసం గోతులాభారం ఏర్పాటు చేశారు. సరస్వతి శిశుమందిర్ విద్యార్థుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. జడ్పీటీసీ వి.సాయిరాజేశ్వరావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు గోశాలను సందర్శించారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అప్పల వెంకట సత్యనారాయణ, కుప్పం సత్యనారాయణ, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


గోవులకు పూజలు చేస్తున్న దృశ్యం

జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళదాం


మాట్లాడుతున్న జేసీ ఎస్.నాగలక్ష్మి

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని, ఆ త్యాగాల స్ఫూర్తితో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లాలని జేసీ నాగలక్ష్మి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ప్రకాశం భవన్‌లో జేసీ జాతీయ జెండాను ఎగరేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలు రంగాల్లో లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించాలని అన్నారు. నీతి, నిజాయతీతో కార్యసాధకులుగా విధిని సక్రమంగా నిర్వహిస్తే దేశసేవ చేసినట్లే అవుతుందన్నారు. కార్యక్రమంలో డీఆర్వో ప్రభాకరరెడ్డి, కలెక్టరేట్ పరిపాలనాధికారిణి రాజ్యలక్ష్మి, డీఎస్వో వెంకటేశ్వర్లు, ఖజానాశాఖ డీడీ లక్ష్మీకుమారి, ఈఎస్ టి.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉరకలెత్తిన ఉత్సాహం.. తీరా వెళితే నిరుత్సాహం

- కిటకిటలాడిన పోలీసు కల్యాణ మండపం
- ప్రజలను బయటే నిలిపేసిన పోలీసులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో ఒంగోలు పోలీసు కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వెల్లువెత్తారు. తొలుత స్థానిక పోలీసు కవాతు మైదానంలో ఈ వేడుకల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినా.. తీరా సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం వేడుకల ఉత్సాహంపై నీళ్లు చల్లింది. మైదానం మొత్తం చిత్తడిగా మారిపోవడం.. పోలీసు కవాతుకు సైతం అనువుగా లేకపోవడంలో... మైదానం పక్కనే ఉ న్న పోలీసు కల్యాణ మండపంలోకి వేదికను మార్చారు. కేవలం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం మాత్రమే కవాతు మైదానంలో నిర్వహించారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి పి.నారాయణ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతర కార్యక్రమాలు పోలీసు కల్యాణ మండపంలోకి మారాయి. వేడుకలను తిలకించేందుకు వివిధ వర్గాల ప్రజలు భారీగానే తరలివచ్చినా... కల్యాణ మండపంలో పరిమిత సంఖ్యలో మాత్రమే సీట్లు ఉండటంతో అందరినీ లోపలికి అనుమతించలేదు. ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రముఖులను మాత్రమే లోపలికి అనుమతించారు. దానికీ గుర్తింపు కార్డులు చూపాల్సి వచ్చింది. తమ పిల్లలకు వేడుకలను చూపించేందుకు పలువురు తల్లిదండ్రులు వచ్చినా.. వారికి నిరుత్సాహమే మిగిలింది. స్థలాభావం కారణంగా వారిని లోపలికి అనుమతించలేదు. పలు మహిళా సంఘాల ప్రతినిధులు వేడుకలకు హాజరైనా లోపలికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దాంతో వారంతా కిటికీల్లో నుంచే వేడుకలు చూడాల్సి వచ్చింది. కళా ప్రదర్శనలు ఇచ్చేందుకు వచ్చిన వారు సైతం తమ వంతు కోసం బయటే నిరీక్షించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల లబ్ధిదారులు లోపలికి అడుగు పెట్టే పరిస్థితి లేకపోవడంతో ఆరుబయటే నిరీక్షించారు. దాంతో కల్యాణ మండపం పరిసరాలు ప్రజలతో కిక్కిరిసిపోయాయి. నిర్వాహకులు కనీసం ఆ ప్రాంతంలో ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేసి ఉంటే, ఎక్కువ మంది వేడుకలు వీక్షించే అవకాశం దక్కేది. అలాంటి ఏర్పాట్లేమీ లేకపోవడంతో ఉత్సాహంగా వేడుకలకు వచ్చిన వారిలో అత్యధికులు నిరుత్సాహంతో వెనుదిరిగారు.


లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న వారికి నచ్చజెబుతున్న పోలీసు అధికారి


పోలీసు కల్యాణ మండపం నిండిపోవడంతో బయటే నిరీక్షిస్తున్న ప్రజలు


కింద నిల్చున్న ప్రజలు, చిన్నారులు

హమారా భారత్ మహాన్

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: ప్రపంచ దేశాలన్నిటికీ తలమానికం భారతదేశ ప్రజాస్వామ్యం. లౌకిక రాజ్యాంగ వ్యవస్థతో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన గొప్పదేశం మనందంటూ మంగళవారం ముస్లిం సోదరులు పలు చోట్ల జాతీయ పతాక ఆవిష్కరణలు చేయడంతో పాటు స్వాతంత్ర్య దినోత్సవ వేళ మువ్వన్నల పతాకాలతో ప్రదర్శనలు జరిపారు. దక్షిణ బైపాస్‌లోని దారుల్ ఉలూమ్ హసాతుల్ అబ్‌రాబ్ మదర్సాలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, మైనారిటీ నాయకుడు షేక్ ఖలీఫ్‌తుల్లాబాషా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు జాతీయ పతాకాలు చేతబూని దేశభక్తి నినాదాలు చేశారు. మదర్సా కరస్పాండెంట్ సయ్యద్ మౌలానా రఫీ, ప్రిన్సిపల్ పఠాన్ సాజిద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.


నగరంలో జాతీయ జెండాలతో ప్రదర్శన


త్రివర్ణ పతాకాలతో నినాదాలు చేస్తున్న ముస్లిం సోదరులు

వ్యక్తి అనుమానాస్పద మృతి



శిఖామణి మృతదేహం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన గిద్దలూరు నరవ రహదారిలోని మద్యం దుకాణాల సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. మృతదేహం కొమరోలు మండలం నల్లగుంట్లకు చెందిన కుందూరి శిఖామణి(50)దిగా గుర్తించారు. స్థానికులు సమాచారమివ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. మద్యానికి బానిసైన శిఖామణి సోమవారం రాత్రి తాగి పడిపోవడంతో గొంతెండి మృతిచెంది ఉండొచ్చని అనుమానిస్తున్నారు. గిద్దలూరు ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించి పోస్టుమార్టం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతునికి భార్య లీలమ్మ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

గుండెపోటుతో ఎంపీటీసీ సభ్యుని మృతి

అన్నసముద్రం(త్రిపురాంతకం), న్యూస్‌టుడే: త్రిపురాంతకం మండలంలోని అన్నసముద్రం ఎంపీటీసీ సభ్యుడు పచ్చిగొర్ల సామ్యేలు మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. త్రిపురాంతకం మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాలకు హాజరై ఇంటికెళ్తుండగా త్రిపురాంతకం బస్టాండ్‌లో ఒక్కసారిగా గుండెపోటుకు గురయ్యారు. దీంతో వైద్యశాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందారు. ఎంపీడీవో కె.మాణిక్యరావు, పలువురు తెదేపా నాయకులు భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబసభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

105 మద్యం సీసాల స్వాధీనం

కందులాపురం కూడలి(కంభం), న్యూస్‌టుడే: కంభంలోని కందులాపురం కూడలిలో అనుమతి లేకుండా అక్రమంగా విక్రయిస్తున్న మద్యం సీసాలను ఎక్సైజ్ సీఐ నెహేమియాబాబు, ఎస్సై శ్రీనగేష్‌లు పట్టుకున్నట్లు తెలిపారు. కె.మాణిక్యాలరావు అనే వ్యక్తి మద్యం విక్రయిస్తూ పట్టుబడ్డాడని చెప్పారు. అతని వద్ద ఉన్న 105 సీసాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు చెప్పారు.

19 కిలోల గంజాయి స్వాధీనం



పట్టుబడిన నిందితులతో ఎక్సైజ్ సీఐ విజయభాస్కరరావు, ఎస్సైలు, సిబ్బంది

దర్శి : గంజాయి నిల్వలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను దర్శి ఎక్సైజ్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. దర్శి పట్టణంలోని శివరాజ్‌నగర్‌కు చెందిన తమ్మిశెట్టి ఏడుకొండలు, కొత్తరెడ్డి పాలెనికి చెందిన ప్రతాప్‌రెడ్డి కలిసి ద్విచక్ర వాహనాలపై 19కిలోల గంజాయిని తీసుకుని వెళ్తున్నారు. దర్శి ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందడంతో ఎన్పోర్స్‌మెంట్ కాల్వ వద్ద ఎక్సైజ్ సీఐ ఆర్.విజయభాస్కరరావు, ఎస్సై పద్మజ, అంజయ్య, సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 19 కిలోల గంజాయితోపాటు, రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు సీఐ తెలిపారు. ఇటీవల అద్దంకి సమీపంలో గంజాయి నిల్వలు స్వాధీనం చేసుకుని అప్రమత్తమైనా మళ్లీ 19 కిలోలు లభ్యమవడంతో పోలీసులు బెంబేలెత్తిపోతున్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠలో ఉద్రిక్తత

● ఇరువర్గాల మధ్య వాగ్వివాదం



ఇరువర్గాల వారితో మాట్లాడుతున్న తహసీల్దార్

జాండ్రపేట(చీరాల పట్టణం), న్యూస్‌టుడే: మండలంలోని జాండ్రపేట శివాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ విషయంలో రెండు వర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకోవడంతో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీన్ని చక్కదిద్దేందుకు అధికారులు రంగంలోకి దిగారు. దీనికి సంబంధించి వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ఈనెల 18వ తేదీన శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ జరిపేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గుడి సంరక్షణ బాధ్యతలు చూసే సేనాధిపతులు రెండు వర్గాలుగా విడిపోయారు. పాత ధ్వజస్తంభాన్ని తొలగించేందుకు సోమవారం రాత్రి పనులు చేస్తుండగా ఓ వర్గానికి చెందిన వారు రాత్రిపూట తొలగించకూడదని, వెంటనే పనులను నిలిపివేయాలని డిమాండ్ చేసింది. ఈ విషయంపై వీరి మధ్య వాగ్వివాదం జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో తహసీల్దార్ ఆర్.శ్రీనివాసరావు పోలీసులతో అక్కడికి చేరుకున్నారు. ఇరువర్గాల వారితో మాట్లాడి సర్దుబాటు చేయటంతో అప్పటికి గొడవ సర్దుబాటు జరిగింది. అయితే రెండు గ్రూపులుగా ఉన్న సేనాధిపతులు తాము తెచ్చిన ధ్వజస్తంభాలనే ప్రతిష్ఠింపజేయాలంటూ పట్టుబట్టడంతో అనిశ్చిత పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని సర్దుబాటుచేసేందుకు రెవెన్యూ, పోలీసులు సంప్రదింపులు జరుపుతున్నారు.

జెండా అవనతంలో అపశ్రుతి

● విద్యుదాఘాతంతో ఇద్దరు విద్యార్థినులకు గాయాలు



చికిత్స పొందుతున్న యామిని



తీవ్రంగా గాయపడిన పి.మేఘన

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కందుకూరులోని కస్తూర్బా బాలికల(కేజీబీవీ) పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఇద్దరు విద్యార్థినులు విద్యుదాఘాతంతో గాయపడ్డారు. మంగళవారం ఉదయం ఎగురవేసిన జాతీయ జెండాను సాయంత్రం అవనతం చేసేందుకు ముగ్గురు విద్యార్థులు ప్రయత్నిస్తుండగా ప్రమాదం జరిగింది. గుడ్లూరు మండలం పెదలాటరపికి చెందిన పి.మేఘన, కొండెపి మండలం మద్దులూరు గ్రామానికి చెందిన యామినిలు కందుకూరు కేజీబీవీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సాయంత్రం ఆ జెండాను విప్పేందుకు ముగ్గురు విద్యార్థినులు ప్రయత్నించారు. జెండా రాడ్డు బరువుగా ఉండటంతో వారు దాన్ని అదుపు చేయలేకపోయారు. అది పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడింది. ఈ సమయంలో ఒక విద్యార్థిని ముందుగానే సమయస్ఫూర్తితో తప్పించుకోగా.. మేఘన, యామినిలు విద్యుదాఘాతానికి గురయ్యారు. వీరిద్దరి చేతులకు తీవ్ర గాయాలవడంతో స్థానికులు 108కు సమాచారం అందించారు. దీంతో 108 సిబ్బంది వెంటనే క్షతగాత్రులను స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు.

కొర్లమడుగులో చోరీ



చోరీ జరిగిన గృహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

కొర్లమడుగు(దర్శి), న్యూస్‌టుడే: కొర్లమడుగులోని కోట్ల రమణారెడ్డి నివాస గృహంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. రూ.2.5 లక్షల నగదు దోచుకెళ్లారు. దర్శి పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు రమణారెడ్డి సోమవారం సాయంత్రం ఇంటికి తాళం వేసి వేరే గ్రామం వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు తాళం తీసి ఇంట్లో ఉన్న రూ.2.5 లక్షల నగదును అపహరించారు. వెళుతూ కిరోసిన్ పోసి ఇంటికి నిప్పంటించారు. ఆమేరకు బాధితుడు మంగళవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు. సీఐ రాఘవేంద్రతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

గ్రానైట్ పరిశ్రమలో కార్మికుడి దుర్మరణం



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై జీవీ చౌదరి

చీమకుర్తి, చీమకుర్తి గ్రామీణం - న్యూస్‌టుడే: చీమకుర్తి మండలం బూదవాడ పంచాయతీ పరిధిలోని షాహిన్ గ్రానైట్ కర్మాగారంలో చోటు చేసుకున్న ప్రమాదంలో... రాజస్థాన్‌కు చెందిన గోపాల్‌రామ్ జాట్ అనే కార్మికుడు దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు చురు తెలిపిన వివరాల మేరకు... రాజస్థాన్ రాష్ట్రం చురు జిల్లా రతన్‌ఘడ్ మండలం గురుమండ గ్రామానికి చెందిన గోపాల్‌రామ్ షాహిన్ గ్రానైట్ పరిశ్రమలో పనిచేస్తున్నారు. సోమవారం రాత్రి... కర్మాగారంలో ఉన్న ఓ రాయిపై ఆయన నిద్రించాడు. దానిపైనుంచి జారి పరిశ్రమలోని వ్యర్థాలు పారే కాలువలో పడిపోయారు. ఈ క్రమంలో ఆయన కంటిపై బలమైన గాయం అయ్యింది. ఈ కారణంగానే అక్కడికక్కడే మృతిచెందినట్లు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై జి.వి.చౌదరి సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు



నిందితులను అరెస్టు చేసిన సీఐ శ్రీనివాసులు, ఎస్సై రామా నాయక్

కంభం, న్యూస్‌టుడే: భార్యను హత్య చేసిన కేసులో కంభానికి చెందిన నిందితుడు నూనె రమేష్, అతని తల్లిదండ్రులు తిరుపతమ్మ, లక్ష్మయ్యలను మార్కాపురం సీఐ బత్తుల శ్రీనివాసులు, కంభం ఎస్సై రామా నాయక్‌లు బేస్తవారపేట మండలం చింతలపాలెం వద్ద ఉన్న ఈసర్ పెట్రోలు బంకు వద్ద అరెస్టు చేశారు. మంగళవారం కంభం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు తెలిపారు. 2009లో నూనె లక్ష్మయ్య కుమారుడు రమేష్‌తో వరలక్ష్మికి వివాహమైంది. అప్పటి నుంచి ఏడాదిపాటు కాపురం అన్యోన్యంగా సాగింది. అనంతరం వరలక్ష్మిని రమేష్ శారీరకంగా, మానసికంగా హింసించడం ప్రారంభించాడు. తల్లిదండ్రుల ప్రోద్బలంతో వేధిస్తుండడంతో కంభం, గిద్దలూరు పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. గిద్దలూరు కోర్టులో భరణం కేసు కూడా నమోదైంది. దీంతో భార్యను సక్రమంగా చూసుకుంటానని పెద్దల సమక్షంలో రమేష్ బాండు రాసి ఇచ్చి కాపురానికి తీసుకెళ్లాడు. కొన్నిరోజులు సజావుగా ఉన్నా మళ్లీ యథాస్థితికి వచ్చాడు. దీంతో గత నెల 20న పోలీసు స్టేషన్‌లో వరలక్ష్మి ఫిర్యాదు చేసింది. దీంతో మార్కాపురం ఫ్యామిలీ కోర్టులో కౌన్సెలింగ్ ఇప్పించారు. మార్కాపురం ఫ్యామిలీ కోర్టులో బతిమాలుకోగా ఆమె ఒప్పుకోలేదు. భార్యను వదిలించుకోవాలని తలచిన రమేష్ గొడ్డలితో వరలక్ష్మి మెడ వెనుక నరికి చంపేశాడని తెలిపారు. నిందితులను గిద్దలూరు కోర్టులో హాజరు పరచనున్నట్లు చెప్పారు.

పట్టపగలే చోరీ

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టపగలే షెట్టరు వేసి ఉన్న దుకాణంలోకి దూరి రూ.80 వేలు అపహరించిన సంఘటన కందుకూరు పట్టణంలోని కాళిదాసువారివీధిలో మంగళవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కాళిదాసువారివీధిలో నరహరి అనే వ్యక్తి ఫ్లెవుడ్ దుకాణాన్ని నడుపుతున్నాడు. మంగళవారం కూడా యథావిధిగా ఉదయాన్నే వచ్చి దుకాణాన్ని తెరిచాడు. కొద్దిసేపటి తర్వాత షెట్టరు కిందకు లాగి పనిపై బజారుకు వెళ్లాడు. పని ముగించుకొని తిరిగి దుకాణం వద్దకు వచ్చి గల్లా పెట్టెను పరిశీలించగా అందులో ఉన్న రూ.80 వేలు నగదు మాయమైనట్లు గుర్తించాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. కందుకూరు గ్రామీణ ఎస్సై ప్రభాకర్ సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికులను విచారించారు. దుకాణం వద్ద ముగ్గురు యువకులు సంచరిస్తున్నట్లు స్థానికులు కొందరు తెలపడంతో వారిని పట్టుకునేందుకు సీసీ ఫుటేజీలు పరిశీలిస్తామని ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చెన్నుపల్లి, కొండాయపాలెం(బల్లికురవ), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న స్వర్ణ హనుమంతరావు(55) అదుపు తప్పి రహదారిపై జారి పడడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని చెన్నుపల్లి సమీపంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై అనూక్ సమాచారం ప్రకారం.. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చెన్నుపల్లి శివాలయంలో జాగారం చేసిన అనంతరం ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతున్న కొండాయపాలెం గ్రామానికి చెందిన హనుమంతరావు సైడు స్టాండు తీయలేదు. దీంతో జారిపడి గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. అర్ధరాత్రి సమయంలో కొందరు వ్యక్తులు మృతదేహాన్ని చూసి బంధువులకు సమాచారం అందించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



ప్రమాదంలో మృతి చెందిన హనుమంతరావు

గిద్దలూరు

విద్యార్థులకు నగదు బహుమతుల పంపిణీ

యడవల్లి(రాచర్ల), న్యూస్‌టుడే: యడవల్లి ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన బైళ్ల సౌమ్య, జి.యోగిరెడ్డి, ఎ.అజన్‌నాయక్‌లకు ఎం.హరగోపాల్ రూ.మూడు వేలు, మార్కాపురం సుబ్బారెడ్డి రూ.2,400, మొర్రి పిచ్చయ్యలు రూ.వెయ్యి రూపాయలు అందించారు. మాజీ సర్పంచి ఉడుముల సుధాకర్‌రెడ్డి విద్యార్థులకు టైలు, బెల్ట్‌లు బహూకరించారు. సర్పంచి మహబూబ్‌బీ మిఠాయిలు పంపిణీ చేశారు.


మొక్కల రక్షణ కంచెలు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు

మొక్కల పెంపకం హర్షణీయం

ఉయ్యాలవాడ(గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే: గ్రామంలోని 'మన మార్పు' స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వాహకులు ముందుకు వచ్చి మొక్కలను నాటడంతోపాటు వాటికి రక్షణ కంచెలను అందజేయడం హర్షణీయమని గిద్దలూరు ఎంపీపీ కె.వంశీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉయ్యాలవాడలో మన మార్పు సేవాసంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవాసంస్థ ప్రతినిధులు గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకోవడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జె.రాజశేఖరరావు, సర్పంచి బి.గోపాలకృష్ణ, సేవా సంస్థ అధ్యక్షుడు సురేష్, ఉపాధ్యక్షుడు వి.రాజు, కార్యదర్శి ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

జీవో 279 రద్దుకు డిమాండ్

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఒప్పంద కార్మికుల కడుపుకొట్టేలా ఉన్న జీవో 279ని వెంటనే రద్దు చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు అందె నాసరయ్య డిమాండ్ చేశారు. స్థానిక పూలసుబ్బయ్య శాంతి సంఘ భవనంలో మంగళవారం సాయంత్రం మున్సిపల్ ఒప్పంద కార్మికుల యూనియన్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంక్షేమమే ధ్యేయమని చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు... అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కార్మికులను కష్టాల్లోకి నెట్టేలా పలు జీవోలు జారీ చేస్తున్నాయన్నారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం అందజేయాలన్నారు.

తెదేపా నాయకుల రాజీనామా

అర్ధవీడు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని సుమారు 300 మంది తెదేపా నాయకులు, కార్యకర్తలు పార్టీకి మంగళవారం రాజీనామా ప్రకటించారు. నమోదు చేసుకున్న సభ్యత్వాలను వెనక్కి ఇస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు వెంట నడుస్తామని చెప్పారు. అనంతరం స్థానిక బస్టాండులో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సభ్యత్వాలకు అందజేసిన నగదును వెనక్కి ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మౌలాలి, మాజీ సర్పంచి సుబ్బరాయుడు, నీటి సంఘం అధ్యక్షుడు అంకయ్య, జిలాని, మౌలాలి, రామకృష్ణ, రఘునాథ్, నారాయణ, ఎంపీటీసీ మాజీ సభ్యులు పాల్గొన్నారు.

కంభంలో...

కంభం, న్యూస్‌టుడే: స్థానిక ఎన్ఎన్ఎన్ ఖాదర్‌వలి ఆధ్వర్యంలో సుమారు వంద మంది తెదేపా కార్యకర్తలు పార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. పార్టీలో ఉన్న సీనియర్ నాయకులపై వివక్ష చూపుతూ పార్టీలు మారేవారికి ఉన్నత స్థానం కల్పించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాదర్‌వలి, మహబూబ్‌భేగ్, బాషా, గౌస్, ఉస్మాన్, గురవయ్య, చాచా తదితరులున్నారు. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు బాటలో నడుస్తామని వారు తెలిపారు.


సభ్యత్వాలను చూపుతున్న నాయకులు, కార్యకర్తలు

స్వగ్రామంలో సేవలందించడం అభినందనీయం


డిజిటల్ తరగతులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, దాత రామాంజనేయులు

రాచర్ల, న్యూస్‌టుడే: విదేశాల్లో ఉంటూ జన్మభూమిపై మమకారంతో స్వగ్రామంలోని పాఠశాలలో డిజిటల్ తరగతుల ఏర్పాటుకు సహకరించడం అభినందనీయమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాచర్లకు చెందిన ప్రవాస భారతీయుడు సంచుల రామాంజనేయులు ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డితో ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బోధనకు అందించడాన్ని ప్రశంసించారు. రామాంజనేయులు మాట్లాడుతూ తాను చిన్నతనంలో కష్టపడి చదువుకున్నానని, జన్మభూమిని మరవకూడదనే అమెరికాలో వ్యాపారం చేస్తూ స్వగ్రామానికి సేవలందిస్తానన్నారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో దశలవారీగా డిజిటల్ తరగతుల ఏర్పాటుకు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంల్లో ఉప విద్యాశాఖాధికారి ఎం.కాశీఈశ్వర రావు, తహసీల్దారు ఎలిజబెత్ రాణి, ఎంపీడీవో అరుణాదేవి, ఎంపీపీ లక్ష్మీదేవి, ప్రధానోపాధ్యాయుడు డి.వి.రమణారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంచాల పంపిణీ

రాచర్ల, న్యూస్‌టుడే: రాచర్ల ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేసి బేస్తవారపేట బాలికల ఉన్నత పాఠశాలకు బదిలీ అయిన స్వర్ణలత 250 మంది విద్యార్థులకు రూ.25 వేల విలువైన కంచాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎన్ఆర్ఐ సంచుల రామంజనేయులు చేతులమీదుగా అందజేశారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులుగా దాతలు రూ.22 వేలు అందించారు. గిద్దలూరుకు చెందిన యల్లా బాలకృష్ణ రూ.పది వేలు, చోళ్లవీడుకు చెందిన బత్తిని వంశీకృష్ణకుమారి రూ.అయిదు వేలు, రాచర్లకు చెందిన మాజీ సైనికుడు సగినాల శాయిలు రూ.అయిదు వేలు, మరో మాజీ సైనికుడు జక్కం జాన్ రూ.రెండు వేలు అందించారు. కార్యక్రమంలో బొడ్డు శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

పత్తికి తెగుళ్లు.. ఆందోళనలో అన్నదాతలు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: మండలంలోని బాలీశ్వరాపురం, బార్లకుంట, హనుమాయిపల్లి, సింగరపల్లి తదితర గ్రామాల్లో సాగు చేసిన పత్తి పంటకు తెగుళ్లు సోకాయి. ఆయా గ్రామాల్లో సుమారు 200 ఎకరాల్లో ముదురు పత్తి ప్రస్తుతం సాగులో ఉంది. ఏప్రిల్, మే నెలల్లో విత్తనం వేశారు. ఇప్పటి వరకు ఎకరాకు సుమారు రూ.20 వేలకుపైగా రైతులు పెట్టుబడి పెట్టారు. చెట్లు కాయలతో నిండుగా ఉన్నాయి. మొక్కలు ఎరుపు రంగులోకి మారి చనిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని చెట్లకు కాయలు ఎండిపోతున్నాయని వాపోతున్నారు. ఎన్ని మందులు వాడినా ప్రయోజనం కనిపించడం లేదని ఆందోళన చెందుతున్నారు. అధికారులు పరిశీలించి సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరుతున్నారు. మెగ్నిషియం, బోరాన్ లోపంతో ఆకులు రంగు మారుతున్నాయని వ్యవసాయాధికారిణి కృష్ణవేణి తెలిపారు.

విద్యాభివృద్ధికి చేయూత అభినందనీయం

చింతలపల్లె(కొమరోలు గ్రామీణం), న్యూస్‌టుడే: చింతలపల్లె పంచాయితీ కసినేపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి అంబేడ్కర్ సేవా సంఘం సహకారం అందించడం అభినందనీయమని సర్పంచి సారె జనార్దన నాయుడు అన్నారు. పాఠశాలలోని 45 మంది చిన్నారులకు సంఘం సభ్యులు రాత పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. రెడ్డిచెర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచి ఆర్.వెంకటేశ్వరరాజు, బొడ్డువానిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంపీపీ కామూరి అమూల్య, అల్లినగరం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి.వి.రత్నం, రాజుపాలెం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్‌సాగర్, తాటిచెర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంపీటీసీ సభ్యురాలు బోనేని వెంకటలక్ష్మమ్మలు పాఠశాలల్లో జెండాలను ఆవిష్కరించారు. రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి శ్రీలక్ష్మి జెండా ఎగురవేశారు.



విద్యార్థులకు రాతపుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

వైభవంగా వేణుగోపాల స్వామి కల్యాణం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు- రాచర్ల రహదారిలోని వేణుగోపాల స్వామి దేవస్థానంలో మంగళవారం ఉదయం వైభవంగా స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. ఉభయ దంపతుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య కల్యాణం జరిగింది. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం చేశారు. సాయంత్రం ఉట్టు కొట్టే కార్యక్రమం నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

కృష్ణ మందిరంలో పూజలు

సోమిదేవుపల్లి(రాచర్ల), న్యూస్‌టుడే: సోమిదేవుపల్లిలోని శ్రీకృష్ణ మందిరంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామికి పంచామృతాభిషేకం, అష్టోత్తర నామార్చన పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ చేశారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో ఉత్సవ విగ్రహాలు

ప్రతిభకు పురస్కారం


మంత్రి నారాయణ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఏడీఏ నాగార్జున సాగర్, నారాయణరెడ్డి, కొమరోలు ఎంపీడీవో నరసయ్య

అర్ధవీడు, న్యూస్‌టుడే: మండలంలోని పలు శాఖల అధికారులు ఉత్తమ సేవలకు గానూ అవార్డులు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉన్నత అధికారుల చేతుల మీదుగా అందజేశారు. మండల తహసీల్దారు ప్రసాద్, సర్వేయర్ పి.సిలార్‌ఖాన్, వెలుగు ఏపీఎం జయరాజ్, కస్తూర్బా బాలికల పాఠశాల ప్రత్యేకాధికారిణి మాలతి, వెలుగు సీసీ గంగాధర్‌కు ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత కార్యాలయాల అధికారులు, సిబ్బంది, గ్రామాల ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

★ **క్లబ్ రహదారి(గిద్దలూరు పట్టణం):** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గిద్దలూరు వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు ఎం.నాగార్జునసాగర్ ఉత్తమ ఏడీఏగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ చేతుల మీదుగా మంగళవారం ఉదయం పురస్కారం అందుకున్నారు. అవార్డు అందుకున్న ఏడీఏ నాగార్జున సాగర్‌కు సబ్‌డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయశాఖ అధికారులు, విస్తరణాధికారులు, ఎంపీఈవోలు, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

★ **గిద్దలూరు పట్టణం:** గిద్దలూరు పట్టు పరిశ్రమ శాఖలో సాంకేతిక అధికారిగా పని చేస్తున్న డి.వి.నారాయణరెడ్డి మంగళవారం జిల్లాలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఉత్తమ అధికారిగా మంత్రి పి.నారాయణ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆయన అవార్డు అందుకోవడంపై మార్కాపురం డివిజన్ పట్టు పరిశ్రమ సహాయ సంచాలకులు జి.సుధాకరశర్మ, ఆ శాఖ ఉద్యోగులు, స్థానిక ఎన్‌జీవో సంఘం అధ్యక్షుడు జి.నరేష్, కార్యదర్శి ఖుద్దూస్ అభినందనలు తెలిపారు.

★ **కొమరోలు, న్యూస్‌టుడే:** కొమరోలు ఎంపీడీవో దేవండ్ల నరసయ్య మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్‌ల చేతుల మీదుగా మంగళవారం ఒంగోలులో ఉత్తమ ఎంపీడీవో అవార్డు అందుకున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేసి మండల అభివృద్ధికి తోడ్పడినందుకు ఎంపీడీవో నరసయ్య అవార్డును అందుకున్నారు.

★ **కంభం, న్యూస్‌టుడే:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దారు ఎన్.ఉషారాణి, ఎస్సై రామా నాయక్, సర్వేయర్ సిలార్, ఉపాధి హామీ పథకంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న కృష్ణ మోహన్‌లు ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్నట్లు తెలిపారు.

★**రాచర్ల, న్యూస్‌టుడే:** రాచర్ల ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ వేలమూరి విజయనరసింహశర్మ ఉత్తమ బ్యాంకు అధికారిగా మంగళవారం జిల్లా మంత్రి నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. బ్యాంకు ద్వారా ఖాతాదారులకు ఉత్తమ సేవలు అందిస్తానని ఆయన తెలిపారు.


అవార్డును అందుకుంటున్న సర్వేయర్ సిలార్

గిద్దలూరు

తెరపై ఈనాడు

గిద్దలూరు పట్టణం: వెంకటేశ్వర- లై, నటరాజ్- జయ జానకి నాయక, కృష్ణ- నేనే రాజు నేనే మంత్రి, శ్రీనివాస- ఫిదా,. కంభం: వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి, స్టార్ : లై , విక్టరీ : జయ జానకి నాయక, బేస్తవారపేట: కళ్యాణి - జయ జానకి నాయక, ఊర్వశి - నేనే రాజు నేనే మంత్రి

వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల పతాకం



జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



మదర్సాలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ముస్లిం సోదరులు



రాచర్ల: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ లక్ష్మీదేవి, ఎంపీడీవో



రాచర్ల: జెండా ఎగురవేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు నాగరత్నమ్మ

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: ఎందరో మహనీయుల త్యాగఫలం వల్లే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం గిద్దలూరు వివేకానంద కాలనీలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దినోత్సవాల్లో ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. దేశంలో పేదరికం తొలగిపోవాలని, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కేంద్రం నిధులు ఇవ్వనప్పటికీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుపరిపాలన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, ఎంఈవో జింకా వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జె.రాజశేఖరరావు పాల్గొన్నారు. అనంతరం నగర పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జెండా ఎగురవేశారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు యంత్రాలు పంపిణీ చేశారు. నగర పంచాయతీ అధ్యక్షురాలు బండారు వెంకటసుబ్బమ్మ, ఉపాధ్యక్షురాలు పాలుగుళ్ల శ్రీదేవి, కమిషనర్ పి.కృష్ణమూర్తి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో 22 మందికి నివేశన ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. తహసీల్దారు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● **గిద్దలూరు పట్టణం:** గిద్దలూరు అటవీశాఖ డివిజన్ కార్యాలయంలో డీఎఫ్‌వో కె.ఖాదర్‌బాషా, కోర్టు భవనాల సముదాయంలో న్యాయమూర్తులు వెంకటేశ్వర్లు నాయక్, శంకరరావు, ఆర్టీసీ డిపో ఆవరణలో డిపో మేనేజర్ విజయకుమార్, రైల్వే స్టేషన్ ఆవరణలో స్టేషన్ మేనేజర్ సంతోష్‌కుమార్, నీటి పారుదలశాఖ కార్యాలయంలో డీఈ ఆర్.వెంకటేశ్వర్లు, వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయశాఖాధికారి రామ్మోహన్‌రెడ్డి పలు పాఠశాలల్లో అతిథులు జాతీయ జెండాను ఎగురవేశారు. గిద్దలూరు బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సిద్ధేశ్వర శర్మ ఆధ్వర్యంలో నగర పంచాయతీ అధ్యక్షురాలు బండారు వెంకటసుబ్బమ్మ జెండాను ఎగురవేశారు. గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు స్థానిక బంగారు వ్యాపారి గంజి వీరయ్య నగదు బహుమతులు అందజేశారు. గిద్దలూరు ఎస్వీ డిగ్రీ కళాశాలలో మాజీ ఎమ్మెల్యే పిడతల సాయికల్పన జెండా ఎగురవేశారు. ముండ్లపాడు గంజి భద్రయ్య మెమోరియల్ పాఠశాల విద్యార్థులు దేశ నాయకులు వేష ధారణలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఉయ్యాలవాడలోని ఎంపీపీ పాఠశాలకు ఎస్ఎంసీ ఉపాధ్యక్షురాలు షాబీరా బీరువా, నూకల శ్రీనివాసులు రెండు గాలి పంకాలు, ఎం.వెంకటేశ్వర్లు మైక్‌సెట్, కాశయ్య విద్యుత్తు పరికరాలు అందజేశారు.

కంభం: మండలంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో డీటీ జితేంద్ర, పోలీసు స్టేషన్‌లో ఏఎస్సై అహరోను తదితర కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కటికెల భాస్కర్ విజేత వైద్యశాల వద్ద జెండాను ఎగురవేశారు. జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు డాక్టర్ జంపాల మల్లికార్జునరావు, తిరువీధి సుగుణ, ఉపాధ్యాయని సాయి నాగభూషణమ్మ అందించిన రూ.పది వేలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గని వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యుడు జరీనా, ఎస్ఎంసీ ఛైర్మన్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.



కొమరోలులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అమూల్య

● సంగావీధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచి స్టార్ బాషా జెండా వందనం చేశారు. ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కంభం పబ్లిక్ స్కూలులో మూడు రంగుల దుస్తులు ధరించిన విద్యార్థులు భారతదేశ పటం రూపంలో ఏర్పడి దేశభక్తిని చాటుకున్నారు. హజరత్‌గూడెంలో చిన్నారులు జాతీయ పతాకాలను చేతబట్టి ర్యాలీ చేశారు. సర్పంచి సాజిదా పాల్గొన్నారు.

● **బేస్తవారపేట:** సీఎల్‌ఆర్సీ, రెవెన్యూ, మాజీ సైనికులు, ఎంపీడీవో, వ్యవసాయ, విద్యుత్తు, పంచాయతీ కార్యాలయాల వద్ద ఏపీడీ పద్మావతి, తహసీల్దారు రాజ్‌కుమార్, జడ్పీటీసీ సభ్యుడు ఐజయ్య, ఎంపీపీ ఓసూరరెడ్డి, ఏవో కృష్ణవేణి, ఏఈ వెంకటనరసయ్య, సర్పంచి రసూల్‌బీ, బాలుర, బాలికల పాఠశాలల వద్ద జడ్పీటీసీ సభ్యుడు ఐజయ్య, గలిజేరుగుళ్ల ఉన్నత పాఠశాలలో సర్పంచి రమణారెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సెయింట్ జోహాన్నాస్ పాఠశాలలో ఏఎస్సై కమలాకర్ జెండాను ఎగురవేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థినులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **రాచర్ల:** రాచర్ల మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. రాచర్ల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవి, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఎలిబెత్‌రాణి, జడ్పీ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యులు బి.నాగరత్నం, బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ రూత్‌రుమోల, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ బి.వెంకటేశ్వర్లు, మాజీ సైనికుల సంఘం కార్యాలయం వద్ద ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు కెప్టెన్ జీసీ అంకన్న తదితర సంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పలు పాఠశాలల్లో ఆటలు, వ్యాసరచన, వక్తృత్వం, ఇతర పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుణాదేవి, ఈవోఆర్డీ మస్తాన్‌వలి, డీటీ చెన్నకేశవులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

● **కొమరోలు:** స్థానిక విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవాలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంపీపీ కామూరి అమూల్య, తహసీల్దారు దిలీప్‌కుమార్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి అబ్దుల్‌ఖాదర్, పోలీసు స్టేషన్, మాజీ సైనికుల సంఘ కార్యాలయం, నరేష్‌రెడ్డి పాఠశాలల్లో ఎస్సై ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మార్సీలో ఎంఈవో వెంకటేశ్వర్లు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో మెర్సీ, ఎస్‌బీఎన్ ఆర్‌ఎం ఎయిడెడ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాలల్లో ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రంగసాయిరెడ్డి పాల్గొన్నారు. పిరమిడ్ విన్యాసాలు, నృత్య ప్రదర్శనలు అలరించాయి.

● **అర్ధవీడు:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక వైద్యశాలలు, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రవికుమార్ యాదవ్, ఎంపీడీవో కార్తీక్, సర్పంచి గుళ్లా పుల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు యూసుఫ్‌వలి, తహసీల్దారు కార్యాలయంలో ఆర్ఐ గంగిరెడ్డి, వీఆర్వోలు, పోలీసు స్టేషన్ తదితర కార్యాలయాల్లో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఉయ్యాలవాడ: ఫ్యాన్లు బహూకరిస్తున్న దాతలు



అర్ధవీడు: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ రవికుమార్ తదితరులు



బేస్తవారపేట: జెండా వందనం చేస్తున్న మాజీ సైనికులు



కొమరోలులో బాలికల పిరమిడ్ విన్యాసం



భారతదేశ పటం ఆకారంలో కంభం పబ్లిక్ స్కూలు విద్యార్థులు



ముండ్లపాడులో దేశ నాయకుల వేషధారణలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సూక్ష్మపోషకం... సిరుల మార్గం

శరీరంలో వచ్చే మార్పుల మాదిరి పంటపొలాలు కూడా ఎప్పటికప్పుడు మార్పు చెందుతుంటాయి. వాటి స్థితిగతుల ననుసరించి ఏ రకం పొలానికి ఎలాంటి పోషకాలు అవసరమో తెలుసుకుని సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అయితే నేటికీ రైతులు సంప్రదాయ పంటల సాగుచేస్తూ నష్టాలను చవిచూస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పోషకాల వినియోగంపై అవగాహన కల్పించి వాటి వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం పూర్తి ఉచితంగా సూక్ష్మ పోషకాలను అందిస్తోంది. భూసార పరీక్షల ఆధారంగా ఆయా సేద్యపు భూముల్లో ఏఏ పోషకాలు అవసరమో గుర్తించి సదరు రైతుకు వాటిని ఉచితంగా అందిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమంపై రైతులు అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, త్రిపురాంతకం

❖ రైతులకు ఉచితంగా సూక్ష్మధాతువుల సరఫరా

❖ పంట దిగుబడులు పెంచేందుకు ఉచితంగా పంపిణీ

జిల్లాలో ఖరీఫ్ సాగు సాధారణ విస్తీర్ణం 2.65 లక్షల హెక్టార్లు కాగా 2.28 లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ ప్రణాళికలు రూపొందించింది. ఇందులో అధిక విస్తీర్ణం వరి పంటదే. అయితే వర్షాభావం కారణంగా రెండేళ్ల నుంచి సాగర్ నీరు విడుదల కావడం లేదు. ఈ నేపథ్యంలో దాని స్థానాన్ని కంది ఆక్రమించింది. సకాలంలో వర్షాలు కురవక పోవడంతో ఖరీఫ్ సాగు ఆలస్యమైనందున ఇప్పటి వరకు 26 వేల హెక్టార్లు సాగు అవడంతో 15 శాతానికి మించి పంటలు సాగు కాలేదు. ఇదే సమయంలో సూక్ష్మధాతు పోషకాలు తగిన మోతాదులో వినియోగిస్తే సత్ఫలితాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు.



రైతుకు అందజేసిన చంద్రన్న భూసార పరీక్ష కార్డు

● **లాభాలు బోలెడు:** విత్తనాలు విత్తేటప్పుడు, మొక్క నాటేటప్పుడు, వరి నాట్లలో సూక్ష్మపోషకాలను వినియోగించాలి. దీంతో జింకు, మెగ్నీషియం, కాల్షియం వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. ఫలితంగా మొక్క గిడసబారకుండా ఎదుగుతుంది. తెగుళ్లు రాకుండా నియంత్రిస్తుంది. ఫలదీకరణం తదితర ప్రయోజనాలు పంటకు ఈ మూలకాల ద్వారా లభిస్తాయి. నాణ్యమైన అధిక దిగుబడులతో పాటు ఆరోగ్యవంతమైన ఉత్పత్తులు సాధించవచ్చు.

● **జింకు లోపం ప్రధాన సమస్య:** జిల్లాలోని భూముల్లో 62 శాతం సేంద్రియ పదార్థాలు తక్కువగా ఉన్నాయి. దీంతో 72 శాతం జింకు లోపం ఉంది. దీని వల్ల మొక్కలు తెల్లబడటం, పసుపుపచ్చగా మారి పోషకాలు తీసుకోవడంలో విఫలమవుతాయి. ఫలితంగా ఎదుగుదల తగ్గిపోయి దిగుబడిపై భారీ ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో సూక్ష్మపోషకాల్లో ముఖ్యమైన జింకును ఎకరాకు 20 కిలోలు చల్లి దున్నడం వల్ల పలు తెగుళ్లను నివారించవచ్చు. బోరాన్ వల్ల మొక్కకు పోషకాలు తీసుకునే సామర్థ్యం, భూమిలో మూలకాలను గ్రహించగలిగే శక్తిని పెంపొందించడం వంటివి లభిస్తాయి. జిప్సంలో కాల్షియం, సల్ఫర్, మెగ్నీషియం వంటి మూలకాలు ఉండటం వల్ల కిరణజన్య సంయోగ క్రియ బాగా జరిగి మొక్క ఆరోగ్యవంతంగా పెరిగేందుకు దోహదపడుతుంది.

● **పూర్తిగా ఉచితం:** గత ఏడాది వరకు 50 శాతం రాయితీపై జింకు, జిప్సం, మెగ్నీషియం, బోరాన్ సూక్ష్మపోషకాలను వ్యవసాయ శాఖ పంపిణీ చేసింది. అయితే ఎకరానికి రూ.2 వేల వరకు ఖర్చవుతుందని వినియోగానికి రైతులు ముందుకు రావడం లేదు. దీంతో ప్రభుత్వం దీన్ని పూర్తిగా ఉచితంగా పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టింది. జిల్లాకు 3,700 టన్నుల జింకు, జిప్సం, బోరాన్‌ను కేటాయించారు. భూసార పరీక్షల కార్డుల్లో సూక్ష్మపోషకాలు సిఫారసు చేసిన వారికి వాటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. బయోమెట్రిక్ విధానంలో డి-కృషి యాప్ ద్వారా వీటిని రైతులు పొందవచ్చు.



సూక్ష్మపోషకాల పంపిణీకి డీ-కృషి యాప్‌లో రైతుల బయోమెట్రిక్ నమోదు చేస్తున్న ఎంపీఈవోలు

జింకు లోపం ఉందని గుర్తించాం



నాకు ఆరెకరాల పొలం ఉంది. ఏటా మిర్చి, మినుము, పత్తి సాగు చేస్తుంటాను. పత్తి ఎర్రగా మారి అర్థాంతరంగా ఎండిపోతుంది. మిర్చిలో కూడా ఇటుక రాయి తెగులు వస్తోంది. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ సిబ్బంది వచ్చి భూసార పరీక్షలు నిర్వహించి జింకు లోపం ఉందని గుర్తించారు. దీంతో సూక్ష్మధాతులోపాల నివారణకు జింకు, జిప్సంను తీసుకెళ్లి వినియోగించారు.

– అన్నసముద్రం పెద్ద శంభయ్య, రైతు, నడిపాలెం

సూక్ష్మపోషకాలతో మరింత ప్రయోజనం



సూక్ష్మధాతు పోషకాల వల్ల పంట దిగుబడి పెరగడంతో పాటు ఆరోగ్యవంతమైన పంట ఉత్పత్తులను పొందవచ్చు. ఈ విషయాన్ని గుర్తించి ప్రభుత్వం సూక్ష్మధాతువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. త్రిపురాంతకం మండలానికి 17 టన్నుల జింకు, 34 టన్నుల జిప్సం, 800కిలోల బోరాన్ కేటాయించారు. చంద్రన్న భూసార పరీక్షలు నిర్వహించుకున్న రైతులకు వాటి ఫలితాన్ని బట్టి సూక్ష్మపోషకాలను అందిస్తున్నాం.

– డి.బాలాజీ నాయక్, మండల వ్యవసాయాధికారి, త్రిపురాంతకం

అలరించిన కూచిపూడి నృత్యం

ఒంగోలు మంగమూరురోడ్డు, న్యూస్‌టుడే: శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా మంగళవారం రాత్రి మంగమూరు రోడ్డులోని సత్యసాయి సన్నిధిలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. మంగమూరు రోడ్డు నివాసిత యాదవుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు ఉట్టికొట్టారు. అనంతరం నృత్య ప్రదర్శన ఇచ్చిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు గుర్రం మురళీకృష్ణ, శిద్దా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న చిన్నారులు

బయటపడిన నకిలీల బాగోతం

● పామూరు కళాశాల ప్రిన్సిపల్ హైదరాబాద్‌లో అరెస్టు

ఒంగోలు: మొన్న ఉపాధ్యాయ విద్య పరీక్షలు ఎలా జరిగాయో అందరికీ తెలిసిందే. పుస్తకాలు దగ్గర పెట్టుకుని, బృందాలుగా కూర్చుని పరీక్షలు రాశారు. ఇప్పుడు ఏకంగా ధ్రువీకరణ పత్రాలనే నకిలీవి అందిస్తున్నారు. ఉపాధ్యాయ విద్యకు రాష్ట్రంలోనే ప్రత్యేక పేరొందిన ఈ జిల్లాలో నకిలీ ధ్రువీకరణ పత్రాల వ్యవహారం మరోసారి చర్చకు దారి తీసింది. నకిలీ సర్టిఫికెట్ల తయారీ కేసులో పామూరులోని ఒమేగా బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ వంగల లచ్చిరెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో పోలీసులు అరెస్టు చేశారు. పదహారేళ్లుగా నేరచరిత్ర కలిగిన అతడిని పట్టుకుని భారీ నకిలీ వ్యవహారాన్ని రట్టు చేశారు. ఈ అంశంలో తాజాగా జిల్లాలోని బీఈడీ, డీఈడీ కళాశాలల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో కళాశాలలు పుట్టుకొచ్చాయి. విశ్వవిద్యాలయం పరిధిలో నాలుగు జిల్లాలు ఉన్నా పరీక్షలు మాత్రం ఈ జిల్లాలోని కళాశాలల్లోనే నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా పామూరు, కనిగిరి, గిద్దలూరు, కంభం, మార్కాపురం ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా వ్యాపించిన ఉపాధ్యాయ విద్యా కళాశాలల్లో బోగస్ వ్యవహారాలు నడుస్తున్నాయి.

పోలీసులు దృష్టి పెడితే మరిన్ని కోణాలు...!

ఇప్పుడు హైదరాబాద్‌లో అరెస్టయిన లచ్చిరెడ్డికి జిల్లాలోని ఇతర కళాశాలలతోను సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇతనిపై 2002లోనే మొదటి కేసు నమోదైంది. అక్కడి నుంచి తప్పించుకుని వేర్వేరు ప్రాంతాల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులతో పరిచయాలు పెంచుకుని తన నకిలీ సామ్రాజ్యాన్ని విస్తరించాడు. ఈ క్రమంలోనే

వివిధ విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలకు సంబంధించిన నకిలీ ధ్రువపత్రాలను తయారు చేస్తున్న ముఠాను హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఛేదించి పట్టుకున్నారు. ప్రధాన సూత్రధారైన లచ్చిరెడ్డి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో పాటు ముగ్గురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. 430 నకిలీ సర్టిఫికెట్లు, 170 స్టాంపులు, కంప్యూటర్, ప్రింటర్ ఇతరత్రా సామగ్రిని స్వాధీనం చేసుకుని కేసును గాంధీనగర్ పోలీసులకు అప్పగించారు. లచ్చిరెడ్డి పనిచేస్తున్న కళాశాలతో పాటు అదే ప్రాంతంలోని అనేక కళాశాల్లో నకిలీ వ్యవహారాలు, ఇతర రాష్ట్రాల విద్యార్థులను చూపడం, అసలు కళాశాలకు రాకుండానే పరీక్షలు రాయించడం జరుగుతుంటుంది. ఈ కళాశాలల్లో చాలావరకు కేవలం పరీక్షలు నిర్వహణకే ఏర్పాటైనవి కూడా అనేకం ఉన్నాయి. విశ్వవిద్యాలయం పరిధిలోని 27 కళాశాల్లో పరీక్షలు జరిగితే, వాటిలో జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలకు చెందినవే 20 ఉంటున్నాయి. అసలు విద్యార్థులు, ధ్రువీకరణ పత్రాల వ్యవహారంలో జిల్లా ఉన్నతాధికారులు, పోలీసులు దృష్టి పెడితే మరింత లోతైన విషయాలను బయటకు తీసే వీలుంటుంది.

గుంటూరు, కడప మ్యాచ్ ప్రారంభం

● గుంటూరు 172 ఆలౌట్

● కడప 52/4





ఒంగోలులో గుంటూరు, కడప జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ దృశ్యాలు

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఏసీఏ అండర్-16 గ్రూప్-బి క్రికెట్ టోర్నీలో భాగంగా ఒంగోలు శర్మ కళాశాల మైదానంలో గుంటూరు - కడప జట్ల మధ్య మూడు రోజుల క్రికెట్ మ్యాచ్ మంగళవారం ప్రారంభమైంది. టాస్ గెలిచిన కడప జట్టు గుంటూరుకు బ్యాటింగ్ అప్పగించింది. కడప బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో గుంటూరు జట్టు పరుగులు చేయడానికి తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఎం.మహిమ కుమార్ 36, షేక్ రషీద్ 33 పరుగులు చేశారు. దీంతో గుంటూరు జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 68.1 ఓవర్లలో 172 పరుగులకు ఆలౌటైంది. కడప బౌలర్లలో ఎస్.అల్తాఫ్ హుస్సేన్ 28 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు, వి.ఆకర్ష్‌రెడ్డి 15 పరుగులు ఇచ్చి రెండు, పి.సాయి శ్రీనివాసరెడ్డి 39 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ చేపట్టిన కడప జట్టు తొలి రోజు ఆట ముగిసే సమయానికి 24 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 52 పరుగులు చేసింది. ఈ జట్టులో పి.జాఫర్ ఆలీఖాన్ 14 పరుగులు చేసి ఔటయ్యాడు. ఎస్.ఎం.డి.అబ్బాస్ 23 పరుగులతోనూ, ఎస్.అల్తాఫ్‌హుస్సేన్ నాలుగు పరుగులతోనూ అజేయంగా క్రీజ్‌లో నిలిచారు. గుంటూరు బౌలర్లలో ఎ.జె.షాన్ రోనాల్డ్, ఎస్.జయసూర్య, పి.అక్షయ్, వి.సాయి అఖిల్ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు.

నరసరావుపేటలో ప్రకాశం వర్సెస్ విజయనగరం

ఏసీఏ అండర్-16 గ్రూప్-బి టోర్నీలో భాగంగా గుంటూరు జిల్లా నరసరావుపేటలో ప్రకాశం, విజయనగరం జిల్లా జట్ల మధ్య మూడు రోజుల మ్యాచ్ మంగళవారం ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ప్రకాశం జట్టు-విజయనగరం బౌలర్లు వాసు, యశ్వంత్ ధాటికి కుప్పకూలింది. 77.2 ఓవర్లలో 164 పరుగులకే ఆలౌటైంది. టి.వేద విఘ్నేష్ 45, జి.సుమిత్ 42, ఎం.లేఖజ్‌రెడ్డి 24 పరుగులతో రాణించారు. మిగిలిన బ్యాట్స్‌మెన్ విఫలమయ్యారు. విజయనగరం బౌలర్లలో వాసు 49 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు, యశ్వంత్ 46 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ చేపట్టిన విజయనగరం జట్టు తొలిరోజు ఆటముగిసే సమయానికి 12 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 37 పరుగులు చేసింది .టి.దీపు భార్గవ్ 11 పరుగులతోనూ, జె.వర్మ అయిదు పరుగులతోనూ అజేయంగా క్రీజ్‌లో ఉన్నారు. ప్రకాశం బౌలర్లలో జి.సుమిత్, జి.రంగస్వామి, జి.రోహిత్ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు.

జిల్లాలో సరాసరి వర్షపాతం 7.3 మి.మీ.

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో సరాసరి 7.3 మి.మీ. వర్షపాతం నమోదయ్యింది. మంగళవారం జిల్లావ్యాప్తంగా వాతావరణం పొడిగా ఉంది. జిల్లాలో అక్కడక్కడ జల్లులు పడ్డాయి. మంగళవారం ఉదయం నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. యర్రగొండపాలెం 52 మి.మీ., దోర్నాల 42.6, వీవీపాలెం 40.2, కందుకూరు 36.4, పెద్దారవీడు 28.4, ఒంగోలు 21.8, జరుగుమల్లి 19.6, కొరిశపాడు 17.4, హనుమంతునిపాడు 17.4, మద్దిపాడు 15.4, తర్లుపాడు 13.8, కనిగిరి 12.4, టంగుటూరు 12.2, నాగులుప్పలపాడు 10, కురిచేడు 10, పీసీపల్లి 9.2, లింగసముద్రం 8, దర్శి 7.2, దొనకొండ 6.6, కొత్తపట్నం 6, ఎస్ఎన్‌పాడు 5.6, మార్కాపురం 5.2, ముండ్లమూరు 3.6, తాళ్లూరు 3.2, పొన్నలూరు 2.4, మర్రిపూడి 1.4, త్రిపురాంతకం 1.4 మిమీ నమోదయ్యింది.

నెక్ కోడిగ్రుడ్ల ధరలు

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.57 పై॥
★ నెక్ విజయవాడ ఆఫీసు. ఫోన్: 0866-6582559

చికెన్ ధరలు



కోళ్ల ఫారం ధర

బ్రాయిలర్ (వెన్‌కాబ్) (కిలో 1కి రూ.లలో)

హైదరాబాద్-72, కర్నూలు-72, విజయవాడ-74, తూర్పు, పశ్చిమ గోదావరి-73, చిత్తూరు-82, నెల్లూరు - 82, విశాఖపట్నం - 73, గుంటూరు -74, ఒంగోలు - 76.

కలెక్టర్ తేనీటి విందుకు ప్రముఖుల హాజరు



విందులో కలెక్టర్ వినయ్‌చంద్, ఎమ్మెల్యేలు గొట్టిపాటి, అశోక్‌రెడ్డి, జేసీ నాగలక్ష్మి

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: స్వాంతంత్ర్య దినోత్సవ వేళ... జిల్లా కలెక్టరు వి.వినయ్‌చంద్ మంగళవారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరయ్యారు. సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో కళాకారుల నృత్యాలు, చిన్నారుల జానపద నృత్యాలు అలరించాయి. ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తితోపాటు అద్దంకి, కొండపి, గిద్దలూరు ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, స్వామి, అశోక్‌రెడ్డి, ఎస్పీ సత్యఏసుబాబు, జేసీ ఎస్.నాగలక్ష్మి, డీఆర్వో ఎన్.ప్రభాకరరెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు. కలెక్టర్ మాతృమూర్తి నాగ గిరిజ, సతీమణి కీర్తి కూడా పాల్గొన్నారు. మనోన్మణి కళాకారిణుల నృత్యాలు, నళినిప్రియ కళాకారుల నృత్యాలు, బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల జానపద నృత్యాలు అలరించాయి. కలెక్టర్, ఆయన సతీమణి చేతుల మీదుగా కళాకారులకు జ్ఞాపికలను అందజేశారు.



కళాకారుల నృత్యాలు



కళాకారులతో కలెక్టర్ దంపతులు

జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ



జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పిస్తున్న జిల్లా జడ్జి, ఇతర న్యాయమూర్తులు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి ఎం.జి. ప్రియదర్శిని జాతీయ జెండా ఎగురవేశారు. భారత స్వాతంత్ర్య పోరాటస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పోరాట యోధుల గొప్పదనాన్ని తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి ఆర్.జె.విశ్వనాథం, శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ పి.ఆదినారాయణ, సీనియర్ సివిల్ జడ్జిలు ఎస్. రమేష్, ఆర్. శరత్ బాబు, టి. రాజావెంకటాద్రి, జూనియర్ జడ్జిలు ఎ. పూర్ణిమ, ఎం. సుధ, ఎం. పల్లవి, ఎన్. శారద, ఎం. అనూరాధ, ప్రభుత్వ న్యాయవాది ఎం. అజయ్‌బాబు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. శివరామకృష్ణ ప్రసాద్, ఫ్యామిలీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. వాసుదేవరావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. రాజు, ఏజీపి శ్రీకాంత్ ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి కోటు వెంకటరావు న్యాయస్థానాల సిబ్బంది పాల్గొన్నారు.

● జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బి. భాస్కరరావు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి బి.వి. శివరామకృష్ణ, ఉపాధ్యక్షుడు కె. జానకీరాం, సంయుక్త కార్యదర్శి షేక్ ఉస్మాన్ సాహెబ్, మహిళా ప్రతినిధి కె. ఉమాదేవి, న్యాయవాదులు పాల్గొన్నారు.

● జిల్లా వినియోగదారుల ఫోరంలో అధ్యక్షుడు ఎస్. వెంకటాచలపతి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో విజయనగరం జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు వి. మోహన్ కుమార్, ఫోరం సభ్యులు ఎ. ప్రభాకరగుప్తా, కె. ఉమామహేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

● న్యాయవాది గుమస్తాల సంఘం కార్యాలయం వద్ద సంఘం కోస్తాంధ్ర ప్రతినిధి కె. ఉదయభాస్కరరావు జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కె. పురుషోత్తమరావు, కార్యదర్శి ఎ. రామకృష్ణారెడ్డి సభ్యులు పాల్గొన్నారు. సాంస్కృతిక పోటీల్లో విజయం సాధించిన వారికి జిల్లా జడ్జి బహుమతులు అందించారు. దివంగత న్యాయవాది కె.శ్రీవల్లిదేవి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందించిన వాటర్ కూలర్‌ను, న్యాయవాది బండారు శ్రీనివాసరావు తన తల్లి జ్ఞాపకార్థం అందించిన వీల్ ఛైర్‌ను జిల్లా జడ్జి ప్రారంభించారు.

23 నుంచి తిరుచానూరులో శత చండీయాగం

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: నవ్యాంధ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ, 23 నుంచి 28వ తేదీ వరకూ చిత్తూరు జిల్లా తిరుచానూరు పుణ్యక్షేత్రంలోని శిల్పారామంలో శతచండీ యాగం నిర్వహిస్తున్నట్లు అరుణాచలానికి చెందిన అన్నపూర్ణ ఆశ్రమం ప్రతినిధి స్వామి శివానందలహరి తెలిపారు. ఆయన ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు వెళుతూ మంగళవారం మార్గమధ్యంలో ఎంసీఏ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. పద్మావతి అమ్మవారి ఆవిర్భావ క్షేత్రమైన తిరుచానూరులో యాగ నిర్వహణను తలపెట్టడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతిరోజూ రుత్విక్ పారాయణలు, యాగ హవిస్సు సమర్పణలు, ధార్మిక ప్రసంగాలు ఉంటాయన్నారు. ప్రజలందరూ ఆహ్వానితులే అన్నారు. ఆశ్రమ ట్రస్ట్ ప్రతినిధులు మువ్వల సుబ్బారావు, పి.శ్రీనివాసులు, నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వివరాలు ప్రకటిస్తున్న స్వామి శివానందలహరి

CLASSIFIEDS

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Dealers for "SMILE" Speed Governor Approved by ICAT, Contact ✆ 9395158104

BUSINESS OFFER

శ్రీ గాయిత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సైక్ ఇంజినీరింగ్ కం॥, విజయవాడ. 88972 67259.

పేపర్‌ప్లేట్స్ బిజినెస్ ద్వారా నెలకు మంచి ఆదాయాన్ని సంపాదించుకోండి. మీ పూర్తి అడ్రస్ మాకు SMS చేయండి ఓంశక్తి ఎంటర్ ప్రైజెస్: @ 9711069965, 9643727150.

BUILDING & CONSTRUCTION

బడ్జెట్‌లో సకాలంలో వాస్తు & నిర్మాణ నాణ్యతతో డుప్లెక్స్ విల్లాస్, కమర్షియల్ మాల్స్ సకాలంలో వాస్తు & Sft ప్రకారం నిర్మించి ఇవ్వబడును. 8309883052/ 7989323821.

HEALTH CARE

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9652980056

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోం కేర్ సర్వీస్: వృద్ధులు, బెడ్ పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE

PLOT FOR SALE

ఓంకారేశ్వర్ హౌసింగ్ రాజధాని అమరావతి గుంటూరు సమీపంలో గృహనిర్మాణానికి అనువుగా అందరికి అందుబాటు ధరల్లో ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర. ✆ 83670 55599.

JOBS

LIC ఆఫ్ ఇండియాలో ఏజెంట్‌గా చేరాలనుకొనేవారికి సువర్ణావకాశం కమీషన్‌తో పాటు స్టైఫండ్ సౌకర్యం కలదు. Q: 10th పాస్, వ. 18 సం॥ ఒంగోలు పరిసర మండలాలవారు సంప్ర: 9652869678.

వంట మనుషులు, హాస్టల్ వర్కర్స్, ఆయాలు, వార్డెన్స్, ప్రైమరీ టీచర్లు వెంటనే కావలెను. చైతన్య విద్యాలయం, దేవరకొండ. ✆ 91603 62176, 97051 83438.

Hyd లో 5 Star Hotels లో క్యాటరింగ్ బాయ్స్/గర్ల్స్ & హెల్పర్స్, సె॥గార్డ్స్ సూ॥వై॥ కావలెను. జీ॥ 9000-14000/- రూం+భోజనం ఫ్రీ. చదువులేకున్నా ✆9133033175/ 8885200700.

ఐషర్ ట్రాక్టర్ షోరూం ఒంగోలు నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, అకౌంటెంట్ కావలెను. 2 వీలర్ కలవారికి ప్రాధాన్యత సంప్ర: 8185991122.

కంప్యూటర్ ఆపరేటర్, సెక్యూరిటి గార్డ్, సప్లయర్, ఆఫీస్ బాయ్/ గర్ల్, టెలికాలర్స్, ఫీల్డ్ ఆఫీసర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టోల్‌ప్లాజా (బెంగుళూరు) టాలీ వారు కావలెను. Cell: 9505801235, 9505770544.

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్ టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 7396608891.

ICCU లో ట్రైనింగ్ పొందిన సీనియర్ కాంపౌండర్స్ & నర్సెస్ (GNM) కావలెను. సంప్ర: శ్రీ కార్తికేయ కార్డియాక్ సెంటర్, అంజయ్యరోడ్, ఒంగోలు. సెల్: 08592 - 233111, 9705716799.

శ్రీకాకుళంలోగల క్యాంటీన్ నందు పనిచేయుటకు సౌత్ ఇండియన్ వంట మాస్టర్స్ మరియు అసిస్టెంట్స్ కావలెను. (వసతి భోజన సౌకర్యం కలదు) సం॥ 9502185060.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SSBS ఇండస్ట్రీ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు కం., కంప్యూటర్ ఆపరేటర్, ఇన్‌ఛార్జ్, టీమ్ లీడర్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 15,000 - 20,000. ✆ 72860 55526, 70953 08439.

Wanted కంప్యూటర్ ఆపరేటర్, సుజుకి షోరూమ్, అద్దంకి నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Qly: డిగ్రీ, MS Office. Ph: 9949732088.

బెంగుళూరులోని ప్రముఖ కాలేజి హాస్టల్‌లో అన్ని వంటలు చేయుటకు అనుభవం గల వంటమాస్టర్ కావలెను. మంచి వేతనం+రూమ్ వసతి కల్పించబడును. ✆ 09972252458.

FACULTY / TEACHERS

మార్కాపురంలోని ప్రముఖ విద్యాసంస్థలో 1 to Vth క్లాస్ బోధించుటకు Maths, Science, Hindi, English టీచర్లు కావలెను. సంప్ర: 8297816301, 9110754331.

MEDICAL

ఒంగోలు ప్రముఖ హాస్పటల్ నందు పిల్లల విభాగంలో షిఫ్ట్ డ్యూటి చేయుటకు B.Sc (Nursing)/ANM చేసిన స్టాఫ్ కావలెను. సంప్ర: 9908720192.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

అతిథి తరలి రాగా....



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

కదన నారీ



కవాతులో మహిళలు..

చిరు భారతం



స్కౌట్ బ్యాండ్‌లో విద్యార్థులు

స్వాతంత్ర్య జ్ఞాపకం



తారకరామ మైదానంలో యువత ఉత్సాహం

భళా.. కళ



వేదిక్ వర్సిటీ విద్యార్థుల యోగా ప్రదర్శన

సాములో మేము



శ్రీ చైతన్య పాఠశాల (తిరుపతి) విద్యార్థుల ప్రదర్శన

విరబూసిన సంస్కృతి



విద్యార్థినుల దక్షిణాది నృత్య ప్రదర్శన

సువర్ణ ప్రగతి త్రివర్ణ తిరుపతి..!

అబ్బురపడేలా స్వాతంత్ర్య దినోత్సవం

వరుణుడు కరుణించగా.. అతిథులు తరలి రాగా.. కమ్ముకున్న నీలి మేఘాల మధ్య..ఆధ్యాత్మికత ఉట్టిపడే తిరునగరిలో.. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది..సప్తగిరుల సాక్షిగా.. సువర్ణ ప్రగతి వెల్లివిరిసింది.. ప్రకృతి అందాల నడుమ.. వేంకన్న నామాలు చూస్తుండగా.. స్వాతంత్ర్య వేడుక కనువిందు చేసింది.. భారతీయ హృది ఉప్పొంగింది.. వెరసి.. తిరుపతిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. మంగళవారం ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు సీఎం చంద్రబాబునాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.. సాయుధ దళాలతో పాటు.. వివిధ ప్లాటూన్ల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు.. శకటాలను ఈసారి కొత్తగా తీర్చిదిద్దారు.. అటవీశాఖ శకటానికి మొదటి బహుమతి లభించిం.. పోలీసు అధికారులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. తర్వాత వారందరితో ఫొటోలు దిగారు.

– ఈనాడు,తిరుపతి



కళ్లల్లో స్వేచ్ఛా కాంతి

ఐకమత్యమే మహా బలం



ఆకట్టుకున్న బైక్ రైడర్స్ విన్యాసం..



అధినాయక వందనం: జాతీయ పతాకానికి శాల్యూట్ చేస్తున్న సీఎం



సాహసమే ఊపిరిగా...



వేంకన్న తరలి రాగా...

బాహు విన్యాసం



బాహుబలి వేషధారణలో ద్విచక్రవాహన రైడర్



ఉరిమే ఉత్సాహం



ఒంటిని విల్లులా మలచి

త్రివర్ణం... యువతరంగం



జెండా రంగుల టీషర్టుల్లో విద్యార్థినులు

తిరుమల మిలమిల



ఆకట్టుకున్న తితిదే శకటం

శిఖరమంత భక్తి



పర్వతారోహణ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల ప్రతిభను చాటి చెబుతున్న శకటం

ప్రకృతి.. స్వర్ణాంధ్ర ఆకృతి



వినూత్నంగా పర్యాటక శాఖ శకటం

అదిరే.. అభినయం



తితిదే సాంస్కృతిక కళాశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పద్మావతి పరిణయమాడగ..



పశ్చిమ గోదావరి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

హాయ్! బుజ్జీ!!



ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి
- అబ్రహం లింకన్



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

ఒకే ప్రశ్న





'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

నవ్వుల జల్లులు!





తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?
రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!
- **వాడపర్తి నవచరణ రాయుడు,** గొల్లలవలస



తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?
వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!
- **పి.వి. రమణకుమార్,** చిలకలూరిపేట

ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!



'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలసిమెలసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్త్రన్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



బాలభారతం
ఆగస్టు సంచిక
bb@ramojifoundation.org
Cell: 80085 51844

గబగబా అనండి!

- ▲ SANJEEV'S SIXTH SHEEP IS SICK
- ▲ DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న



వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?
- **సీహెచ్‌వీవీఎస్ మూర్తి,** పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**
- **కె. లావణ్య,** కూచిపూడి

జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.




మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

- **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	




బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?



మొత్తం ఎన్ని?

ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?





జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి
చిలిపి ప్రశ్న: టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16

సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

ప్రతిభా పురస్కారాలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో ప్రతిభ కనబరిచిన 380 మంది అధికారులు, ఉద్యోగులకు ఒంగోలులోని పోలీసు కల్యాణ మండపంలో జరిగిన వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ చేతుల మీదుగా పురస్కారాలు ప్రదానం చేశారు. 21 ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులతోపాటు, ఒంగోలు, కందుకూరు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, జి.మల్లికార్జున ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారు.

❖ రెవెన్యూ శాఖలో..

ఎ.రాజ్యలక్ష్మి(ఏవో, కలెక్టరేట్), ఆర్.శ్రీనివాసులు(తహసీల్దార్, చీరాల), నయం అహ్మద్(తహసీల్దారు, కొరిశపాడు), టి.చిరంజీవి(తహసీల్దారు, కెఆర్‌సీసీ), పి.విద్యా సాగరుడు(తహసీల్దారు, పొదిలి), శిల్ప(తహసీల్దారు, కొండపి), ఎస్.వి.సుబ్బారావు (వలేటివారిపాలెం), కె.కిషోర్‌కుమార్(ఉపతహసీల్దారు, కనిగిరి), కె.రవికుమార్(ఉపతహసీల్దారు, ముండ్లమూరు), పీఎస్‌వీఆర్ మూర్తి(ఆర్ఐ, కందుకూరు), మాధవ(ఆర్ఐ, పామూరు), బి.సత్యసాయి శ్రీనివాస్(ఉప తహసీల్దారు, అద్దంకి), జె.ప్రభాకర రావు(ఉప తహసీల్దారు, పర్చూరు), మహమ్మద్ రఫీ, ఆర్‌వీఎన్‌వీ ప్రసాద్(ఉప తహసీల్దారు), కె.పవన్ సాయి(ఎంఆర్ఐ, కొత్తపట్నం), వి.హనుమంతురావు(ఆర్ఐ, పర్చూరు), మార్కాపురం రెవెన్యూ డివిజన్ నుంచి డి.సరోజని(డీఏవో, మార్కాపురం), ఉషారాణి(తహసీల్దారు, కంభం), జీఎస్ఎం ప్రసాద్(అర్ధవీడు, తహసీల్దారు), వి.కిరణ్(ఉప తహసీల్దారు, పెద్దారవీడు), కె.నాగేశ్వరరావు(ఉప తహసీల్దారు, బేస్తవారిపేట), ఎ.వి. నరసింహం(ఎంఆర్ఐ, త్రిపురాంతకం), షేక్ ఇబ్రహీం(ఎంఆర్ఐ, మార్కాపురం)

❖ జిల్లా, మండల ప్రజా పరిషత్తులో..

ఎంపీడీవోలు బి.ఇందురేఖ(కొత్తపట్నం), టి.హనుమంతురావు(యర్రగొండపాలెం), షేక్ రఫీఅహ్మద్(కార్యాలయ పర్యవేక్షకుడు వెలిగండ్ల), కె.సూర్యనారాయణ(సీనియర్ సహాయకులు, కొండపి), ఆర్.విజయభాస్కర్‌రెడ్డి(జూనియర్ సహాయకుడు, సింగరాయకొండ), సీహెచ్.రవిప్రసాద్(టైపిస్టు, ముండ్లమూరు), ఎం.జగదీశ్వరరెడ్డి(టైపిస్టు, ఒంగోలు), పి.వెంకటేశ్వర్లు, (కార్యాలయ సబార్డినేట్, జడ్పీ ఒంగోలు)

❖ జిల్లా పంచాయతీ విభాగంలో..

ఈవోఆర్డీలు పి.అజితకుమారి(కొత్తపట్నం), బి.చూడామణి(ముండ్లమూరు), బి.వెంకటరెడ్డి(పుల్లలచెరువు); సర్పంచులు బెల్లం జయంత్‌బాబు(టంగుటూరు), కె.నాగమణి(సింగరాయకొండ), మారం ధనలక్ష్మి(తూర్పు చవటపాలెం, దర్శి మండలం); పంచాయతీ కార్యదర్శులు బి.హనుమంతురావు తూర్పునాయుడుపాలెం, టంగుటూరు మండలం), బి.శ్రీనివాసరావు(ముండ్లమూరు), రాఘవరావు(గిద్దలూరు)

❖ విద్యుత్తుశాఖలో...

బి.మధుసూదనరావు(ఏఈ, ఒంగోలు), కె.వెంకటేశ్వర్లు(డీఈ, ఒంగోలు), పి.శ్రీనివాసులు(ఏడీఈ, అద్దంకి), పి.సంతోష్‌కుమార్(ఏఈ, మార్కాపురం), వి.వి.శ్రీధర్(ఏఏవో, సింగరాయకొండ), బీమా బోడా(సబ్ ఇంజినీర్, ఒంగోలు)

❖ జలవనరులశాఖలో..

పి.రాజన్ననాయుడు(ఈఈ, ఒంగోలు), శివరామమూర్తి(డీఈ, ఒంగోలు), ఎస్.పుల్లయ్య(ఏఈ, ఒంగోలు), జె.భూషణ్‌బాబు(ఈఈ, ఒంగోలు), ఎస్.అబూతలీం(డీఈ, ఒంగోలు), బి.రాకేష్‌బాబు(ఏఈ, ఒంగోలు)

❖ విద్యాశాఖ:

పీసీహెచ్.వెంకటరెడ్డి(ఎంఈవో, పెద్దారవీడు), ఎంవీఆర్ ఆంజనేయులు(మద్దిపాడు), ఆర్.హనుమంతురావు(ప్రధానోపాధ్యాయుడు, దేవరపాలెం, చీమకుర్తి), పి.శ్రీనివాసరావు(ప్రధానోపాధ్యాయుడు,

గోనుగుంట, చీమకుర్తి); ఎస్.నిర్మలారాణి(కార్యాలయ పర్యవేక్షకురాలు), ఆదిలక్ష్మి, ఎన్.బాలాజీ(సీనియర్ సహాయకులు), గిరిబాబు(జూనియర్ సహాయకుడు)

❖ వ్యవసాయశాఖ:

ఎం.నాగార్జునసాగర్ (ఏడీఏ, గిద్దలూరు), నిర్మలా కుమారి(ఏడీఏ, ఒంగోలు), జి.స్వర్ణలత(ఏవో, మద్దిపాడు), డి.బాలాజీనాయక్(ఏవో, త్రిపురాంతకం), షేక్ అబ్దుల్‌రహీం(ఏవో, కందుకూరు), కె.రాధారాణి(ఏవో, ఒంగోలు), జి.వెంకటస్వామి(ఏఈవో, కనిగిరి), బి.ప్రసాదరావు(ఏఈవో, మద్దిపాడు)

❖ డ్వామా:

ఎంపీడీవోలు ఎం.శ్యాంప్రసాద్(జె.పంగులూరు), డి.నరసయ్య(కొమరోలు), ఎన్.ప్రదీప్‌కుమార్(ఏపీవో, సింగరాయకొండ), ఎన్.రవికుమార్(ఈసీ, మార్టూరు), జి.రవికుమార్(కంప్యూటర్ ఆపరేటర్, గుడ్లూరు), కె.అనిల్‌కుమార్(టీఏ)

❖ డీఆర్‌డీఏ:

పి.సునీత(డీపీఎం, ఒంగోలు), డి.సుభాషిణి(ఏసీ, సమన్వయకర్త, మార్కాపురం), కరుణాకర రావు(ఏపీఎం, ఒంగోలు), ఎం.శ్రీనివాసరావు(ఏపీఎం, ఇంకొల్లు)

❖ సర్వశిక్షా అభియాన్:

వై.మాలతి(కేజీబీవీ ప్రత్యేక అధికారిణి, అర్ధవీడు), జి.పి.రెడ్డి(ఐఈఆర్టీ, ముండ్లమూరు), జ్యోతి(సీఆర్పీ, ముండ్లమూరు)

❖ పౌరసరఫరాలశాఖ:

ఆర్.బ్రహ్మయ్య(ఉప తహసీల్దారు), ఏవీఎస్.శ్రీనివాసరావు(ఉప తహసీల్దారు), జె.జేమ్స్(కార్యాలయ సబార్డినేట్)

❖ బ్యాంకర్ల విభాగం:

వి.విజయ నరసింహాశర్మ(ఏపీజీబీ, రాచర్ల), పి.శివశంకర్(ఆంధ్రా బ్యాంకు, గిద్దలూరు), వీఎస్.కుమార్(సిండికేట్ బ్యాంకు, దోర్నాల), సుధాకరరావు(ఎస్‌బీఐ, మార్కాపురం)

❖ గ్రామీణ నీటిసరఫరా విభాగం:

కె.వేణుగోపాలరావు(డీఈ, కందుకూరు), ఎం.శ్రీకాంత్ (పొదిలి), ఏ.రవి(కార్యాలయ పర్యవేక్షకుడు, ఒంగోలు), ఎం.నాగజ్యోతి(సైట్ ఇంజినీర్, ఒంగోలు)

❖ పశుసంవర్ధశాఖ:

పి.రామారావు(ఏడీ, మార్కాపురం), కె.మహేష్(బల్లికురవ), సీహెచ్.రుషీకేశ్వరరావు(ఈపురపాలెం), కె.శ్రీనివాసులు(గురవాజీపేట)

❖ ఉద్యానశాఖ:

బి.హనుమంతునాయక్(దర్శి), బి.శిరీషా, ఎం.యోగేష్‌బాబు(ఎంపీఈవో), డి.ప్రత్యూష(గిద్దలూరు), జి.వెంకటరావు(గుడ్లూరు)

❖ వైద్య, ఆరోగ్యశాఖ:

జి.లక్ష్మీపాపారావు(వైద్యాధికారి), కె.జ్యోతి(యాచవరం), శ్రీకాంత్(పాలుట్లపెంట), అంజనికుమారి(మద్దిపాడు), రాజకుమారి(దగ్గుపాడు), సుభాషిణి(వేములపాడు), శ్రీనివాసరెడ్డి(తాళ్లూరు), నిర్మల(గిద్దలూరు), కె.వెంకటరావు(మద్దిపాడు), పి.శ్రీనివాసరావు(కనిగిరి)

సొమ్ము దేవుడిది... సోకు జీవుడిది...!

(మొదటిపేజీ తరువాయి)

చేయాలనే నిబంధనను, వడ్డీ సొమ్ము ఖర్చు చేయకూడదనే నిబంధనను ఉల్లంఘించడమే కాకుండా కనీసం బడ్జెట్ అనుమతులు కూడా తీసుకోకుండా నిధులు వాడుకున్నా పట్టించుకోని దుస్థితి నెలకొంది. కారంచేడు గ్రూపు పరిధిలోని 13 సంస్థలు, పూనూరు గ్రూపులు, అడుసుమల్లి, ఏదుబాడు పరిధిలో దేవాదాయ సంస్థల దస్త్రాలను పరిశీలిస్తే నిబంధనల ఉల్లంఘన తీరు వెల్లడవుతుంది. ఏళ్ల తరబడి ఆదాయంనిబంధనలకు విరుద్ధంగా వాడుకుంటున్నా పట్టించుకోకపోవడం అక్రమాలకు మరింత ఊతమిస్తోంది.

ఇవిగో నిదర్శనాలు....

❖ పర్చూరు మండలం అడుసుమల్లి గౌరీశంకర స్వామి ఆలయం పేరుతో పర్చూరు యూనియన్ బ్యాంకులో ఖాతా ప్రారంభించారు. మొదట్లో రూ.25 వేలు జమ చేసి డ్రా చేశారు. తర్వాత 2017 మే 5 నుంచి జూన్ 7 వరకు రూ. 7.6 లక్షలు జమ చేశారు. కొద్ది రోజుల్లో ఆలయానికి సంబంధించిన ఆదాయం ఇంత పెద్ద మొత్తం బ్యాంకు ఖాతాలో జమ చేసిన ఈవో గత మూడేళ్లలో అసలు సొమ్ము జమ చేయకపోవడం గమనార్హం. అప్పట్లో వచ్చిన ఆదాయం ఏంచేశారనేది ప్రశ్న. తన్నీరు నాగేశ్వరరావు ఈవోగా పనిచేసిన అన్ని సంస్థల్లో దాదాపు ఇలాంటి పరిస్థితే ఉండడం గమనార్హం.

❖ కారంచేడు, పూనూరు గ్రూపుల పరిధిలో 2013 నుంచి చెరువులు, ఆలయాల మాన్యం భూములకు వచ్చిన ఆదాయం బ్యాంకు ఖాతాల్లో జమ చేయకున్నా అడిగిన వారు లేరు. సీజీఎఫ్ 9 శాతం, కంట్రిబ్యూషన్ 8 శాతం, ఆడిట్ ఫీజు 1.5 శాతం సొమ్ము ఏటా చెల్లించకున్నా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. ఎవరైనా ఫిర్యాదు చేసినా స్పందన ఉండదు.

❖ పర్చూరు మండలం అడుసుమల్లి గౌరీ శంకరస్వామి ఆలయం మాన్యం భూములకు మూడేళ్ల క్రితం కౌలు వేలం నిర్వహించారు. బహిరంగ వేలంలో 13.77 ఎకరాలకు రూ.2.55 లక్షలు పలికింది. ఆలయ దస్త్రాల్లో మాత్రం ఒక ఏడాది రూ.1.05 లక్షలు, మరొక ఏడాది రూ.1.1 లక్షలు, మరొక ఏడాది రూ.1.15 లక్షలు పేర్కొనడం గమనార్హం. దీనిపై దేవాదాయశాఖ కమిషనర్ అనూరాధ విచారణకు ఆదేశించి రెండు నెలలు దాటినా సంబంధిత ఈవో తన్నీరు నాగేశ్వరరావు ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోలేదు.

❖ గౌరీశంకర ఆలయంతో పాటు అడుసుమల్లి గ్రూపు పరిధిలోని మిగిలిన దేవాదాయ సంస్థలకు సంబంధించిన కౌలు సొమ్ము గత మూడేళ్లలో జమ చేయలేదు.

❖ అడుసుమల్లి గ్రూపు పరిధిలోని ఆలయాల నిధుల దుర్వినియోగం విషయాన్ని 'న్యూస్‌టుడే' ఏడాది క్రితం దేవాదాయ శాఖ సహాయ సంచాలకుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా వివరాలు ఇప్పించాలని పలుమార్లు కోరినా స్పందించలేదు.

❖ పూనూరు గ్రూపు పరిధిలోని దేవాదాయ సంస్థల బాధ్యతలు నిర్వహిస్తున్న ఈవో తన్నీరు నాగేశ్వరరావు కౌలు సొమ్ము బ్యాంకు ఖాతాల్లో ఎంత జమ చేశారో పరిశీలిస్తే అక్రమాల తీవ్రత వెల్లడవుతుంది.

❖ కారంచేడు మల్లేశ్వరస్వామి ఆలయానికి 16.28 ఎకరాల మాన్యం ఉంది. 2013 ఏప్రిల్ నుంచి 2016 డిసెంబరు వరకు కౌలు సొమ్ము ఈవో బ్యాంకులో జమ చేయలేదు. కౌలు రైతులు ఇద్దరు చెక్కుల ద్వారా ఆలయ ఖాతాకు బదిలీ చేయగా ఆ సొమ్ము కూడా డ్రా చేశారు. డిపాజిట్లపై వచ్చిన వడ్డీ సొమ్ము కూడా పూర్తిగా డ్రా చేశారు. ఇదే గ్రామంలోని మాధవ స్వామి ఆలయానికి 38.85 ఎకరాల మాన్యం ఉంది. 2013 నుంచి 2016 వరకు మాన్యం కౌలు సొమ్ము ఏనాడూ బ్యాంకు ఖాతాలో జమ చేయలేదు. ఈ ఆలయానికి సంబంధించి డిపాజిట్లపై వచ్చిన వడ్డీ సొమ్ము కూడా డ్రా చేశారు.

❖ కారంచేడు మండలం ఆదిపూడిలోని రామేశ్వరస్వామి ఆలయానికి 6.18 ఎకరాల మాన్యం ఉంది. 2013 జూన్ నుంచి 2017 మార్చి వరకు కౌలు ఆదాయం బ్యాంకులో జమ చేయలేదు. వడ్డీ సొమ్ము కూడా డ్రా చేశారు.

❖ కారంచేడు మండలం తిమిడిదపాడు మల్లేశ్వరస్వామి ఆలయానికి 11.48 ఎకరాల మాన్యం ఉంది. 2013 ఏప్రిల్ నుంచి 2016 జూన్ వరకు బ్యాంకులో నగదు జమ చేయలేదు.

❖ దగ్గుబాడు చెన్నకేశవస్వామి ఆలయానికి 12.62 ఎకరాల మాన్యం ఉంది. మాన్యం ఆదాయం 2013 ఏప్రిల్ నుంచి 2016 డిసెంబరు వరకు బ్యాంకు ఖాతాలో నగదు జమలు లేవు.

❖ దగ్గుబాడులోని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయానికి 5.35 ఎకరాల మాన్యం ఉంది. 2014 నుంచి 2016 వరకు మాన్యం ఆదాయం బ్యాంకులో వేయలేదు.

❖ ఆదిపూడిలోని చెన్నకేశవస్వామి ఆలయానికి 10.9 ఎకరాల మాన్యం ఉంది. మాన్యం ఆదాయం 2013 నుంచి 2016 జూలై వరకు ఆదాయం బ్యాంకు ఖాతాలో జమ చేయలేదు.

❖ తిమిడిదపాడు వేణుగోపాల స్వామి ఆలయానికి 11.68 ఎకరాల మాన్యం ఉంది. మాన్యం కౌలు ఆదాయం 2013 నుంచి 2016 వరకు నగదు బ్యాంకు ఖాతాలో వేయలేదు.

❖ కుంకలమర్రు చెన్నకేశవస్వామి ఆలయానికి 21.68 ఎకరాల మాన్యం ఉంది. కౌలు ఆదాయం నామమాత్రంగా జమ చేసి గతంలో ఉన్న సొమ్మును కూడా డ్రా చేసుకున్నట్లు గణాంకాలను పరిశీలిస్తే వెల్లడవుతుంది. వడ్డీ రూపంలో వచ్చిన ఆదాయం కూడా కరిగిపోయింది. లక్షల్లో ఉన్న బ్యాంకు నిల్వ ఈవో బాధ్యతల నుంచి తొలగే నాటికి వందల్లోకి రావడం గమనార్హం.

❖ పూసపాడు మల్లేశ్వర, జనార్ధన స్వామి ఆలయాలకు సంబంధించిన ఆదాయం కూడా 2013 నుంచి 2016 వరకు బ్యాంకు ఖాతాలో జమ చేయలేదు.



అడుసుమల్లిలోని గౌరీశంకర ఆలయం

ప్రగతి ప్రకాశిస్తోంది...!

(మొదటిపేజీ తరువాయి)

ప్రాధాన్యం లభించింది. ఈ ఖరీఫ్‌లో 2.28 లక్షల హెక్టార్ల సాధారణ విస్తీర్ణం ఉండగా, 96,901 హెక్టార్లలో సాగులో ఉంది. 2.51 లక్షల మంది రైతులకు సాగు రుణాలు అందించాలని లక్ష్యం నిర్దేశించుకోగా, ఇప్పటి వరకు 2.11 లక్షల మందికి అందించాం. నూతనంగా ఏర్పాటుచేసిన జీపీఎస్ పద్ధతి ద్వారా 2.20 లక్షల మంది రైతుల పొలాల నుంచి మట్టి నమూనాలు సేకరించి, వారికి పత్రాలను అందించాం. విత్తన రాయితీ పథకం కింద 6,156 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను 75 శాతం రాయితీతో అందించాం. ఉద్యాన శాఖ ద్వారా ఎక్కడా లేనంతగా సాగు ఈ జిల్లాలో ఉంది. అందుకే రాయితీలు బాగా వినియోగించుకుంటున్నారు. ఈ ఏడాది రూ. 12.93 కోట్ల వ్యయంతో పండ్ల తోటల విస్తరణ, యాంత్రీకరణ, పాలీహౌస్‌ల నిర్మాణం, సంచార కూరగాయల వాహనాల సరఫరాకు ప్రణాళిక ఉంది. రాష్ట్ర ప్రణాళిక పథకం ద్వారా మరో రూ. 12.08 కోట్ల వ్యయంతో వివిధ పథకాలను అమలు చేస్తాం. సాగునీటిని పొదుపుగా ఉపయోగించుకునేందుకు ఈ ఏడాది 22 వేల ఎకరాల్లో రూ. 173 కోట్ల నిధులు కేటాయించాం. కరవును సమర్థంగా ఎదుర్కొనేందుకు 374 రెయిన్‌గన్స్ అందుబాటులో ఉంచాం. పశుసంవర్ధకశాఖలోను 15 శాతం వృద్ధి లక్ష్యంగా ఉత్పాదకతను పెంచుతున్నాం. పట్టు పరిశ్రమలో ఈ ఏడాది అదనంగా 400 ఎకరాలకు విస్తీర్ణం పెరిగింది.

❖ వనం-మనం పథకం ద్వారా జిల్లాలో ఈ ఏడాది 29 లక్షల మొక్కలు నాటించాం. 165 నర్సరీల ద్వారా కావాల్సిన మొక్కలను అందుబాటులో ఉంచుతున్నాం. గృహనిర్మాణాలు వేగం పెరిగాయి. 4,234 గృహాల నిర్మాణానికి రూ. 708.20 కోట్ల వ్యయం చేయనున్నాం. పట్టణ ప్రాంతాల్లోను ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యమిస్తున్నాం. డ్వాక్రా సంఘాలు గడచిన మూడేళ్లలో వృద్ధిలో ఉన్నాయి. ఈ ఏడాది రూ. 964 కోట్ల రుణానికి గాను, ఇప్పటికే రూ. 206 కోట్లను అందించాం. గ్రామీణాభివృద్ధి విభాగం ద్వారా జిల్లాలో 25 అన్న సంజీవని దుకాణాలు, యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ, చంద్రన్న బీమా ఉపకార వేతనాలు వంటి పథకాలను అమలు చేస్తున్నాం. జిల్లాలో ఉపాధి పథకం అమలు ఆదర్శప్రాయంగా సాగుతోంది. 2.40 కోట్ల పనిదినాలు లక్ష్యం ఉండగా, ఇప్పటికే 1.80 కోట్లు పూర్తిచేశాం. వేతనాల చెల్లింపులు, పనుల కల్పనలో జిల్లా అగ్రగామిగా ఉంది. సీసీ రహదారులు, భవనాలు, పంట సంజీవని కుంటలు, చెక్‌డ్యాముల నిర్మాణంలో ఆశించిన ప్రగతి కనిపిస్తోంది.

❖ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేలా ప్రణాళికలు అమలు చేస్తాం. 4,244 కేంద్రాలకు గాను ఈ ఏడాది 144 కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణం కోసం రూ. 11.46 కోట్లను కేటాయించాం. అధికారులే స్వయంగా కొన్ని కేంద్రాలను దత్తత తీసుకుని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు. జిల్లాలోని డీఎంఎఫ్ నిధులతో రిమ్స్ ఆసుపత్రిలో రూ. 82 లక్షల వ్యయంతో ప్లేట్‌లెట్ గణన యంత్రం, రూ. 1.26 కోట్లతో ఉపకేంద్రాల భవనాల నిర్మాణం చేయిస్తాం. మరో రూ. 58 లక్షల వ్యయంతో ఆసుపత్రుల్లో వైద్యపరికరాలు ఏర్పాటు చేస్తాం. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఈ ఏడాది రూ. 31.69 కోట్ల వ్యయంతో 11,167 మందికి శస్త్రచికిత్సలు చేయించాం. ప్రస్తుతం 89 వేల మందికి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నాం. జిల్లాలో 8 ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ ఏడాది 45,33 మందికి ఉచిత వైద్యం అందించి, 13 వేల మందికి వివిధ రక్తపరీక్షలు, 2,980 మందికి టెలీ ఆధారిత వైద్య సూచనలు అందించాం.

❖ జిల్లాకు కీలకమైన వెలిగొండ ప్రాజెక్టులో రెండు సొరంగాల తవ్వకం పనులు ఊపందుకున్నాయి. హెడ్‌రెగ్యులేటర్ పనులు ప్రారంభిస్తున్నాం. గుండ్లకమ్మకు ఉన్న అవరోధాలు తొలగించుకుని ఈ ఏడాది సెప్టెంబరులో నీటిని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. పామూరులో జాతీయ పెట్టుబడులు, ఉత్పాదక మండలి(నిమ్జ్), దొనకొండలో మెగా పారిశ్రామిక వాడ ఏర్పాటుకి తగిన చర్యలు తీసుకుంటున్నాం. ఈ ఏడాది జిల్లాలో రూ. 42 కోట్ల పెట్టుబడితో 74 సూక్ష్మ తరహా పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. వీటి కోసం రూ. 21.45 కోట్లు రాయితీలు అందించాం. జిల్లా ప్రగతిలో సహకరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులకు మంత్రి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31* ఆగస్టు

★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2* సెప్టెంబరు

★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: *11* సెప్టెంబరు

★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

ప్రతిభ

ఉద్యోగాలు

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562

★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:**

★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.

★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.

★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.

★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.

★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15

★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: ***5 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యుమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✲ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)

✲ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్

✲ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడెమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.

★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ సైన్స్/ హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎంతోపాటు పీహెచ్‌డీ అవసరం.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: *11 సెప్టెంబరు*

వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.

★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.

★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).

★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.

★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).

★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.

★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.

★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.

★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).

★ మెస్ సూపర్‌వైజర్ - 1.

★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ***29 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్

★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).

★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.

★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.

★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.

★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.

★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.

★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).

★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).

★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.

★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.

★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).

★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: ***31 ఆగస్టు***

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20

★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5

★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2

★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.

★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

ప్రవేశాలు

యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యుమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.

★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.

★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.

★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు

★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **cbsenet.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.

★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.

★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: ***22 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

Mail your feedback to

pratibhadesk@eenadu.net

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$ 4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7 4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15 4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64 4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134 4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 – 211.99 = ?

1) 1100 2) 1080 3) 1000 4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?

1) 375 2) 400 3) 350 4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$

1) 650 2) 700 3) 950 4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40 4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60 4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000 3) Rs.3,500 4) Rs.3,800 5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56 4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90 4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110° 4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58 4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. $A \le R \le N = G \ge T > S$

Conclusions

I. A < S: Not True

II. A = S: Not True

(2-3):

$C > R \le E = T$

$R < Y; U \ge E$

$C > R < Y$

$Y > R \le E \le U$

$C > R \le E = T \le U$

2. Conclusions

I. C > Y: Not True

II. $U \ge Y$: Not True

3. Conclusions

I. $U \ge R$: True

II. $T \le U$: True

(4 – 5):

$P \ge R = B \le S$

$C \le B > Z$

$P \ge R = B > Z$

$Z < R = B \le S$

$C \le B \le S$

4. Conclusions

I. Z = P: Not True

II. $S \le Z$: Not True

5. Conclusions

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$

$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$

$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$

$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$

$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.

9. C lives immediately above D's floor.

10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.

12. Harsh likes Pointer pen.

13. Harsh likes Fastrack watch.

14. Harsh likes Swift car.

15. Veena likes Titan watch.

16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.

18. Clearly, both the assumptions are implicit in the statement.

19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.

From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):

Left Q R T X U P W V S Right

21. V sits seventh to the right of Q.

22. Q and S are seated at two extreme ends of the line.

23. Three persons - T, X and U - are seated between R and P.

24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.

25. Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.

M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.

28. P attended Seminar in Seoul on Friday.

29. The combination Thursday - O - Paris is correct.

30. R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

31. The inference is definitely false. An example cannot support the inference.


32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.

33. Clearly, the inference is definitely true.

34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.

35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.

36.



I. ✔✕ II. ✕✔

Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)

గ్రామీణ ప్రాంత వైద్యసేవల్లో పారామెడికల్ సిబ్బంది కీలకం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవందించడంలో పారామెడికల్ సిబ్బంది కీలకపాత్ర పోషిస్తున్నారని తెలుగునాడు పారామెడిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీఎల్ వెంకటరావు అన్నారు. మార్కాపురంలో మంగళవారం టీఎన్‌సీపీఏ డివిజన్‌స్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రబలుతున్న మలేరియా, డెంగీ, గన్యా తదతర వ్యాధులపై ఎప్పటికప్పుడు ఆర్ఎంపీ, పీఎంపీలకు సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అవసరమైన ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోగి వద్ద డబ్బు ఉన్నా లేకున్నా ఆర్ఎంపీలు, పీఎంపీలు గ్రామీణులకు వైద్యం చేయడం అభినందనీయమన్నారు. మార్కెట్లోకి వచ్చే కొత్త మందుల గురించి తెలుసుకోకుండా ఇవ్వరాదన్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసుల వేధింపులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రత్యేక శిక్షణతో పాటు సర్టిఫికెట్లు ఇవ్వాలని కర్నూలు నుంచి హైదరాబాద్‌కు గతంలో పాదయాత్ర చేపట్టడంతో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి శిక్షణకు అవకాశం కల్పించారన్నారు. తరువాత శిక్షణ నిలిచిపోయిందన్నారు. ఆ కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సుముఖంగా ఉన్నారన్నారు. గ్రామీణ వైద్యుల కోసం ముందడుగు పేరుతో మాస పత్రిక నడుపుతున్నామన్నారు. పుష్కర వేడుకల్లోనూ టీఎన్‌సీపీఏ ఆధ్వర్యంలో మంచి సేవలందించారన్నారు. కార్యక్రమంలో టీఎన్‌సీపీఏ డివిజన్ అధ్యక్షులు షేక్ ఇమాంసాహెబ్, గుంటూరు ప్రభుత్వ వైద్యశాల ఆచార్యులు డాక్టర్ విజయశేఖర్, డాక్టర్ కృష్ణమూర్తి, డివిజన్‌లోని ఆర్ఎంపీలు, పీఎంపీలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకటరావు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు**: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: బృందావనం** (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి'**: మసాలా వంటలు **'చికెన్ పన్నీర్ కర్రీ'**, **'ప్రాన్స్–65'**, కారం కారంగా **'పెప్పర్‌ఫిష్'**, చెఫ్స్ స్పెషల్ **'రాజస్థానిమటన్‌కర్రీ'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **ఎక్స్‌ట్రా జబర్దస్త్** (రిపీట్), 05-30: **ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం** (రిపీట్), 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్).

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతి చినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **ఢీ 10**: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ **డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)**
- ★ **యోగమంత్ర** (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
- ★ **గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)**
- ★ **అమృతం** (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ **హెల్దీ & టేస్టీ** – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ **ఆరోగ్యమస్తు** (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ **జీవనరేఖ – విమెన్స్ హెల్త్** (ఉ. 9:30, సా. 4:00)
- ★ **బాడీ మైండ్ & సోల్– అంతరంగం** (ఉ. 10:00)
- ★ **విహారి** (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ **హెల్దీ డయాబెటిక్** (మ. 1:30)
- ★ **జీవనరేఖ చైల్డ్ కేర్** - (మ. 2:00, రా. 7:00)
- ★ **బాడీ మైండ్ & సోల్** - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), **మధ్యాహ్నం:** 1-00: మాట్నీ: **వీడెవడండీ బాబు!** (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: **శభాష్ సూరి**(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు –** హెల్తీ పౌడర్ విత్ బనానా, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ –** మ్యాంగో సలాడ్, **ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్** - పెసర కట్టు, బెండకాయ వేపుడు, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ –** మాక్రోనీ చీజ్ బాల్స్, **మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్** - ఫిష్ కలీయ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ఫ్రైడ్ బట్టర్ చికెన్, **మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వ్యావర్స్ స్పెషల్) –** మస్టర్డ్ చికెన్ స్క్వ్యావర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - తోటకూర గారెలు, **మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ –** స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, **సా.5.15: స్నాక్స్ –** వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: **శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: **తులసి**, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: **లౌక్యం.**

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: **దొంగాట, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: **జ్యోతి లక్ష్మీ,** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **స్నేహమంటే ఇదేరా,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **ఒక్కడు,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

ఉదయం: 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, మధ్యాహ్నం: 01-59 ఎస్కేప్ టు విక్టరి, సాయంత్రం: 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, రాత్రి: 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

అన్నదాతలో...
రేపు ఉదయం 6.30 గం.లకు
1. మామిడిలో కాండంతొలిచే పురుగు - సమగ్ర నివారణ
2. పార్థీనియం కలుపు - సమగ్ర నివారణ
3. బంతి సాగులో మెలకువలు
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

జైకిసాన్‌లో...
నేటి సాయంత్రం 6.30 గంటలకు
1. అనంత జిల్లాలో గడ్డి కొరత పశువులను సంతల్లో విక్రయిస్తున్న పోషకులు
2. పండుగలతో అరటికి గిరాకీ మెరిసిన ధరలతో రైతులకు ఊరట
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

చెరకులో కలుపు నివారణ

మెట్ట ప్రాంతాల్లో వర్షాధారంగా రైతులు చెరకు సాగు చేస్తున్నారు. సాధారణంగా జూన్, జులై నెలల్లో వర్షాధారంగా సాగు చేస్తుంటారు. సరైన వర్షలు లేకపోవడంతో ఆగస్టు నెలలో కూడా నాటుతున్నారు. వర్షాధారంగా నాటే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.భరతలక్ష్మి వివరించారు.



కలుపు మందు చల్లుతున్న రైతు

చెరకులో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం నాట్లు వేస్తున్న రైతులు 87ఎ298, 93ఎ145, 97ఎ85, 20001ఎ63, 83ఎ30, కోటి8201, 2000ఎ56 ,2000ఎ225 రకాలు నాటుకోవాలి. ఎకరాకు 20వేల మూడు కళ్ల ముచ్చెలు నాటాలి. ముదురు గెడల నుంచి విత్తనాన్ని సేకరించాలి. ముచ్చెలను పదిశాతం సున్నపు నీటిలో గంట సేపు నానబెట్టి నాటుకుంటే మొలకశాతం పెరుగుతుంది. నాటిన మూడు రోజులలోపు ఎకరాకు రెండు కిలోలు అట్రజిన్ లేదా మెట్రిబ్యుజిన్ 600 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చెయ్యాలి. 1.25 టన్నుల చెరకు చెత్తను వరుసల మధ్య పల్చగా కప్పాలి. దీనివల్ల తేమ ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. కలుపు ఉధృతి తగ్గుతుంది. పీక పురుగును చాలా వరకు నివారించవచ్చు. ఇప్పటికే నాట్లు వేసిన తోటల్లో కలుపు సమస్య మొదలైంది. నివారణకు మెట్రిబ్యుజిన్ 400 గ్రా., 2,4-డి సోడియం సాల్టు 800 గ్రాములు, 200 లీటర్ల నీటిలో కలిపి చెరకు నాటిన 45 రోజులలోపు వరుసల మధ్య పిచికారి చెయ్యాలి.

కలుపు మందులతో– జాగ్రత్తలు: కలుపు మందులను సిఫారసు మేరకు మాత్రమే వాడాలి. లేకపోతే పంట దెబ్బతినే ప్రమాదం ఉంది. కలుపు మందులు పిచికారి చేసే సమయంలో భూమిలో తగినంత తేమ ఉండాలి. ఎరువులతో కలిపి వాడకూడదు. సిఫారసు లేనిదే 2, 3 మందులు కలిపి పిచికారి చెయ్యకూడదు.

– న్యూస్‌టుడే, అనకాపల్లి

తమలపాకు సాగుకు మేలైన రకాలు

తమలపాకు సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా ఆశించిన దిగుబడులు పొందవచ్చని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. తమలపాకులను తీగ కత్తిరింపుల ద్వారా ప్రవర్ధనం చేస్తారు. వీటిలో తెల్లాకు(కపూరి రకం), బంగ్లా, కారపు ఆకు, దేశవాళీ, మిఠాపాన్ రకాలున్నాయి.

తెల్లాకు రకం: ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా పండిస్తున్నారు. ఆకులు అధికంగా వస్తాయి. పలుచగా, లేతాకుపచ్చ రంగులో ఆకులు అండాకారంలో ఉంటాయి. సువాసన కలిగి నోట్లో వేసుకోగానే కరిగిపోయినట్లు అనిపిస్తాయి. బూజు తెగుళ్లను తట్టుకుంటాయి. ఎండు, కుళ్లు తెగుళ్లను, నీటి ఎద్దడిని తట్టుకోలేవు. చల్లని వాతావరణంలో ఈ తోటలు పెరగవు.

కారపాకు: ఇందులో చిట్టికమ్మెరి, గుడ్డుకమ్మెరి, వేంపల్లి కారపాకు తదితర రాకాలున్నాయి. చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాలో వీటిని పండిస్తున్నారు. వీటి ఆకులు మందంగా ముదురాకుపచ్చ రంగులో హృదయాకారంలో ఉంటాయి. ఈ రకాలకు కవటలు తక్కువగా వస్తాయి. వీటి తీగలు కూడా కొంచెం ఎరుపు రంగులో ఉంటాయి. ఆకుల రసంలో ఎక్కువగా యూజినాల్ ఉంటుంది. అందువల్ల ఆకులు కారంగా, ఘాటుగా, లవంగాల రుచిని కలిగి ఉంటాయి. ఇది తెల్లాకు రకం కంటే తక్కువ దిగుబడినిస్తాయి. ఈ తోటలను ఐదు నుంచి 10 సంవత్సరాల వరకు ఉంచుతారు. కొన్ని రకాల తెగుళ్లను తట్టుకుంటాయి.

బంగ్లా రకం: ఈ రకాన్ని ఎక్కువగా పశ్చిమబంగ, ఒడిశా, మధ్యప్రదేశ్‌ల్లో కృత్రిమంగా నిర్మించిన పందిళ్లపై పెంచుతున్నారు. వీటి ఆకులు కూడా లేతాకుపచ్చ రంగులో పెద్దవిగా, మందగా హృదయాకారంలో ఉంటాయి. వీటి ఆకుల్లోని రసంలో యూజినల్ తక్కువగా ఉంటుంది. కారం తక్కువగా ఉంటుంది. నీటి ఎద్దడిని తట్టుకుంటాయి. ఈ తోటలను ఎక్కువ సంవత్సరాలు పెంచవచ్చు. ఇవి కొన్ని తెగుళ్లను తట్టుకుంటాయి.

దేశవాళి రకం: ఈ రకాన్ని బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కువగా పండిస్తున్నారు. ఆకులు పెద్దవిగా అండాకారంలో ఉండి ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. వీటి తీగలు కొంచెం ఎరుపు రంగులో ఉంటాయి. ఆకుల్లోని రసంలో కొద్దిగా అనిటోల్ ఉంటుంది. అందువల్ల రుచిగా ఉంటుంది. దిగుబడి మధ్యస్తంగా ఉంటుంది.

మిఠాపాన్: పశ్చిమబంగలోని మిడ్నపూర్ జిల్లాలో మాత్రమే ఈ రకాన్ని పండిస్తున్నారు. అన్ని రకాల కంటే ఈ ఆకులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఆకుల్లోని రసంలో అనిటోల్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల తియ్యగా, రుచిగా ఉంటాయి. ఆకులు, పెద్దవిగా, ముదురు ఆకులు ఆకుపచ్చ రంగులో ఉండి అక్కడక్కడా పసుపు పచ్చని మచ్చలు కలిగి హృదయాకారంలో ఉంటాయి. తెగుళ్లు ఎక్కువగా ఆశిస్తుంటాయి. కనుక జాగ్రత్తగా పెంచాలి.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరి జిల్లా)



జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం అందుకుంటున్న (కుడి నుంచి ఎడమకు) ఒంగోలు ఆర్డీవో కమ్మ శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో సాయికుమారి, కందుకూరు ఆర్డీవో జి.మల్లికార్జున, డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్. మురళి, డ్వామా పీడీ నంబూరి పోలప్ప, సీపీవో కె.టి.వెంకయ్య , గృహనిర్మాణశాఖ పీడీ పి.శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు జె.మురళీకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి ఎన్ఎస్ఎస్‌వీ ప్రసాద్, జిల్లా విద్యాశాఖాధికారి బి.విజయభాస్కర్.



(ఎడమ నుంచి కుడికి) స్టెప్ సీఈవో బి.రవికుమార్, డీఎంహెచ్‌వో జె.యాస్మిన్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎన్.రాజశేఖర్, పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రశేఖరయ్య, ఖజానాశాఖ డీడీ ఆకుల లక్ష్మీకుమారి, మార్కాపురం డీఎఫ్‌వో బి.జయచంద్రారెడ్డి, ఉద్యానశాఖ-I ఏడీ ఎం.హరిప్రసాద్, ఉద్యానశాఖ-2 ఏడీ ఏడీ పి.జెన్నమ్మ, గ్రామీణ నీటిసరఫరా విభాగం ఎస్ఈ సంజీవరెడ్డి, గనులశాఖ ఏడీ రామచంద్రారావు, ప్రజారోగ్యశాఖ ఈఈ కె.రామ్మోహన్‌రావు, ఎక్సైజ్‌శాఖ ఒంగోలు డివిజన్ సహాయ పర్యవేక్షణాధికారిణి సీహెచ్.లావణ్య




(ఎడమ నుంచి కుడికి) ఇ.సుప్రజ, విజిలెన్స్ డీఎస్పీ, పి.బాలకృష్ణ, హౌసింగ్ డీఈఈ కనిగిరి, సిహెచ్.ఆదిశేషు, ఉప గణాంకాధికారి, ఒంగోలు, శివరామమూర్తి, డీఈఈ, జలవనరుల శాఖ, ఒంగోలు, జె.భూషణ్‌బాబు, ఈఈ, జలవనరులశాఖ, ఒంగోలు, కె.వెంకటేశ్వర్లు, ట్రాన్స్‌కో డిఈ, ఒంగోలు, పి.శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఏడీఏ, అద్దంకి, జి.లక్ష్మీపాపారావు, వైద్యాధికారి, పి.సునీత, జిల్లా ప్రాజెక్టు మేనేజరు, వెలుగు, ఎ.రాజ్యలక్ష్మి, కలెక్టరేట్ పరిపాలనాధికారి, ఎ.ప్రసన్నలక్ష్మి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, మార్కాపురం, కె.విఘ్నేశ్వరలాల్, అసిస్టెంట్ మోటార్ ఇన్‌స్పెక్టర్



మహ్మద్ మజర్‌బేగ్, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, కె.వేణుగోపాలరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, కందుకూరు , పి.రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్(ఎహెచ్), ఎవి.హెచ్, మార్కాపురం, పి.రాజన్ననాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఇరిగేషన్ సర్కిల్, ఒంగోలు, ఎస్.అబుతలీమ్, డిప్యూటీ ఇంజినీరు, కనస్ట్రక్షన్ సర్కిల్, ఒంగోలు

ఉత్తమ సేవలకు గుర్తింపు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఒంగోలులోని సీతారామ కల్యాణ మండపంలో జరిగిన ఈ వేడుకల్లో మంత్రి నారాయణ చేతుల మీదుగా పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ సత్యఏసుబాబు, జేసీ నాగలక్ష్మి, డీఆర్వో ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గత ఏడాది ప్రకటించిన ఉత్తమ సేవా పతకం, సేవా పతకాలనూ బహూకరించారు.



మంత్రి నారాయణ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకుంటున్న (కుడి నుంచి ఎడమకు) అదనపు ఎస్పీ(పరిపాలన) ఉదయరాణి, అదనపు ఎస్పీ టి.శివారెడ్డి, మార్కాపురం ఓఎస్డీ లావణ్యలక్ష్మి, పీటీసీ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ మరియదాసు, సింగరాయకొండ సీఐ భీమానాయక్, కనిగిరి సీఐ ఎం.సుబ్బారావు, అద్దంకి సీఐ హైమారావు, డీటీసీ ఆర్ఐ వై.వెంకటేశ్వరరావు.



రాష్ట్రమంత్రి నారాయణ చేతులమీదుగా ఉత్తమ సేవా పతకం అందుకుంటున్న (కుడి నుంచి ఎడమకు)కందుకూరు సీఐ కె.నరసింహారావు, ఏఆర్ కానిస్టేబుల్ డి.సి.హెచ్.సిద్ధయ్య, సేవా పతకాలు అందుకుంటున్న ఎస్‌బి-2 ఎస్.ఐ బాబా ఖాదర్‌వలి, సీసీఎస్ ఎస్.ఐ ఎస్.ప్రసాద్, పీసీఆర్ ఎస్.ఐ ఎం.కాటారెడ్డి, మర్రిపూడి ఏఎస్సై షేక్ మస్తాన్ సాహెబ్, తాళ్లూరు హెడ్ కానిస్టేబుల్ ఎన్.వి.మోహన్‌రావు, ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ ఎస్.రంగారెడ్డి, నాగులుప్పలపాడు హెడ్ కానిస్టేబుల్ వై.చంద్రశేఖర్, చీరాల వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ జి.కోటేశ్వరరావు



(ఎడమ నుంచి కుడికి) కొనకనమిట్ల ఏఎస్సై సయ్యద్ అల్లాబక్షు, చినగంజాం ఏఎస్సై వి.రామకోటేశ్వరరావు, పొన్నలూరు ఏఎస్సై అబ్దుల్ సత్తార్, కారంచేడు ఏఎస్సై బి.హైమావతి, పెద్దారవీడు హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్‌బషీర్, బేస్తవారపేట కానిస్టేబుల్ కె.వి.మోహన్‌రావు, ట్రాన్స్ కో ఎస్.ఐ సాయికుమార్, కఠిన సేవా పతకం అందుకున్న పీసీ పాండురంగ మురళి, ఉత్తమ సేవాపతకం అందుకుంటున్న కమ్యూనికేషన్స్ ఏఎస్సై జి.వి.సుబ్బారావు



వేడుకల్లో భాగంగా కవాతులో పోలీసులు


గిరిజనులతో మంత్రి నారాయణ నృత్యం


స్త్రీనిధి చెక్కును లబ్ధిదారులకు అందజేస్తున్న మంత్రి నారాయణ


స్వాతంత్ర్య సమరయోధులకు సత్కారం...




దివ్యాంగులకు మూడుచక్రాల సైకిళ్లు అందజేస్తున్న దృశ్యం


సాయిబాబా సెంట్రల్ స్కూలు విద్యార్థినుల నృత్య రూపకం


పెరేడ్‌ను తిలకిస్తున్న కలెక్టర్ కుటుంబసభ్యులు


సైకిల్‌పై కలెక్టర్, ఎస్పీ

త్రివర్ణ కళకళ

త్రివర్ణ కళకళలు... దేశభక్తి ఉప్పొంగేలా నృత్యగీతాల ప్రదర్శనలు... ప్రగతి లెక్కలు... ఆపన్నులకు సహాయాలు... ప్రముఖుల సందడి... ఇదీ జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దిన వేడుక సాగిన తీరు. పోలీసు మైదానం అనువుగా లేకపోవడంతో అక్కడే ఉన్న కల్యాణమండపంలో కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆద్యంతం ఉత్సాహపూరితంగా సాగిన ఉత్సవ దృశ్యాలివి.

– న్యూస్‌టుడే, ఒంగోలు






సాంస్కృతిక ప్రదర్శనలో నవోదయ విద్యార్థులు


అద్దంకిలో 220 అడుగుల త్రివర్ణ పతాకం ప్రదర్శిస్తున్న శ్రీచైతన్య విద్యార్థులు




నవోదయ విద్యార్థినుల జానపద సందడి


మాంటిస్సోరి విద్యార్థినుల నృత్యం

వివిధ శాఖల సహాయం పంపిణీ

ఒంగోలు ట్రంకు రోడ్డు, ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ఒంగోలు పోలీసు కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వివిధ సంక్షేమ శాఖల ద్వారా ప్రజలకు రూ.128.87 కోట్ల విలువైన సహాయాలను పంపిణీ చేశారు. వీటిని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి పి.నారాయణ చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. డీఆర్‌డీఏ - వెలుగు ద్వారా బ్యాంకు అనుసంధానం కింద 1526 స్వయం సహాయక సంఘాలకు రూ.50 కోట్లు అందజేశారు. స్త్రీ నిధి కింద 416 గ్రూపులకు రూ.5.20 కోట్లు పంపిణీ చేశారు. మెప్మా ద్వారా 958 గ్రూపులకు రూ.20.55 కోట్ల బ్యాంకు లింకేజీ, స్వయం ఉపాధి పథకం కింద రూ.7.80 లక్షల చెక్కులు అందజేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం కింద రూ.5.44 కోట్లు, బ్యాంకు ఆధారిత పథకాల కింద రూ.38.86 కోట్లు, ఎన్ఎస్ఎఫ్‌డీసీ కింద రూ.4.89 కోట్లు అందజేశారు. కాపు కార్పొరేషన్ ద్వారా రూ.68 లక్షలు, బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.79 లక్షలు, వ్యవసాయ శాఖ ద్వారా రూ.1.61 కోట్ల విలువైన పరికరాలను లబ్ధిదారులకు అందజేశారు. కులాంతర వివాహం చేసుకున్న నూతన దంపతులకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూ.50 వేల చొప్పున నగదు బహుమతులు పంపిణీ చేశారు.


అద్దంకి సోషల్ వెల్ఫేర్ స్కూలు విద్యార్థుల నృత్యం

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్వాతంత్ర దిన వేడుకల్లో భాగంగా సీతారామ (పోలీసు) కల్యాణమండపంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పలు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఒంగోలుకు చెందిన నిర్మలా ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మా తెలుగుతల్లికి మల్లె పూదండ, సాయిబాబా సెంట్రల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు స్వాగతం, స్వాగతం; జవహర్ నవోదయ విద్యాలయం విద్యార్థులు జాతీయ సమైక్యత గురించి, మాంటిస్సోరి విద్యార్థులు అమరావతి గీతం, అద్దంకికి చెందిన ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల విద్యార్థులు ఈతరం నవతరం వందేమాతరం, ఒంగోలు డ్రీమ్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 'ఐ లవ్ ఇండియా'; సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాడవోయి భారతీయుడా అంటూ చేసిన నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు.